ప్రభాత
# కడప-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
బుధవారం 15 అక్టోబర్ 2025

## తోతాపురి మామిడి రైతులలో ఆనందం

### 2271 మంది రైతులకు రూ.9 కోట్ల 8 లక్షల ఆర్థిక సహాయం విడుదల



రాయచోటి, అక్టోబర్ 14: ప్రభాత వార్త

అన్నమయ్య జిల్లాలోని తోతాపురి మామిడి రైతులలో ఆనందం వ్యక్తం అయింది. 9 కోట్ల 8 లక్షల రూపాయలను 2271 మంది రైతులకు 22,706 టన్నులకు, టన్నుకు నాలుగు వేల రూపాయల చొప్పున రైతులకు ఆర్థిక సహాయాన్ని మంగళవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఈ ఆర్థిక సాయం వల్ల ముఖ్యంగా రైల్వే కోడూరు చిట్వేలు రాజంపేట పీలేరు రాయచోటి మదనపల్లె మండలాల రైతులకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులందరికీ ఆర్థిక సహాయం అందించబడిందని రైతులందరూ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెబుతున్నారని పేర్కొన్నారు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యానవనం శాఖ అధికారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా యంత్రాంగం రైతులకు ఎప్పుడు అండగా ఉంటుందని, తోతాపురి మామిడి రైతులకు ఏమైనా సమస్యలు ఉంటే 8919527578 నెంబర్ కు సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయానికి రైతులందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రైతులు తమ అకౌంట్లో జమ అయిన మెసేజ్ ను చూపిస్తూ వారి ఆనందాన్ని వ్యక్తం చేశారు.



పులివెందుల పట్టణ శివారిలోని ఇండో జెర్మన్ గ్లోబల్ అకాడమీ ఫర్ ఆగ్రో ఇకాలజీ రీసెర్చ్ లెర్నింగ్ ఇనిస్టిట్యూట్‌ను సంబందిత అధికారులతో కలిసి పరిశీలించారు. రీసెర్చ్ సెంటర్ కు సంబంధించి బుధవారం జెర్మన్ అంబాసిడర్ Dr. Philipp Ackermann బృందం IGGAARL లో క్షేత్ర పరిశీలన చేయనున్న నేపత్యంలో జిల్లా కలెక్టర్ ముందస్తు ఏర్పాట్లపై సంబందిత అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. కలెక్టర్ వెంట పులివెందుల ఆర్డీవో చిన్నయ్య, ఎపిసిఎన్ఎఫ్ జిల్లా మేనేజర్ ప్రవీణ్ కుమార్, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన విద్యను, వసతులను కల్పించాలి

### రైతు సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తాం...కలెక్టర్ విశాంత్





రాజంపేట అక్టోబర్ 14 ప్రభాతవార్త

రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పాఠశాలలకు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందని విద్యా విధానం విద్యార్థులకు మెరుగైన వసతులను కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ కల్పించి ఉపాధ్యాయుల ద్వారా వారికి మెరుగైన విద్యను అందించాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ విశాంత్ సూచించారు మంగళవారం చిన్నవారిపాడు పంచాయతీలో ఉన్న కస్తూర్బా పాఠశాలను అలాగే అరటి బొప్పాయి పండ్ల తోటలను పరిశీలించారు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని ఆయన అన్నారు రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నట్లు తెగులు సోకి ఆశించిన ధరలు లేక పంటలు దిగుబడి రాక వచ్చిన ధరలో లేక పొలాల్లోనే పాడైపోతున్నాయని అందువల్ల మాకు గిట్టుబాటు ధరలు కనిపించి ప్రభుత్వం ఆదుకోవాలని కలెక్టర్ కోరారు ఆయన సానుకూలంగా స్పందించి అన్ని విధాల రైతులకు బాసటగా నిలుస్తామన్నారు అనంతరం ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు సంక్షేమానికి రాష్ట్రంలో అన్ని విధాల ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఉప ముఖ్యమంత్రి. పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండి ప్రజా శ్రేయస్సు ప్రభుత్వ ధ్యేయంగా పాలన సాగితుందన్నారు రైతులు కందుబాటు ఉంటూ రైతు సంక్షేమానికి రైతుల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ యామిని రెవెన్యూ అధికారులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలి



చిట్వేలి, అక్టోబర్ 14, ప్రభాతవార్త

చిట్వేల్ – కోడూరు రహదారి విస్తరణ పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. రైల్వే కోడూరు నియోజకవర్గం పర్యటనలో భాగంగా చిట్వేల్ – కోడూరు రహదారి విస్తరణ, పనుల నాణ్యతను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పరిశీలించారు. మంగళవారం మధ్యాహ్నం చిట్వేల్–కోడూరు రోడ్డు లో నాణ్యత, పురోగతి, పనులను పరిశీలించారు. రోడ్లు భవనాల శాఖ ఈ.ఈ. ఇంజినీర్ సహదేవ రెడ్డి ఈ ప్రాజెక్ట్ క్రింద రూ.3530.00 లక్షల అంచనా వ్యయంతో రాష్ట్ర ప్రభుత్వం రహదారులు మరియు భవనాలు శాఖ ఆధ్వర్యంలో పనులు చేపట్టిందని, ఇప్పటివరకు మొత్తం పనులలో 63 శాతం పనులకు గాను రూ.1731.00 లక్షల విలువైన పనులు పూర్తియ్యాయని, అందులో 3/3 నుండి 15/4 వరకు మరియు 17/9 నుండి 20/4 వరకు సింగిల్ రోడ్డు నుండి డబల్ రోడ్డు చేసే పని పురోగతి లో ఉన్నదని, అందులో 25 కలవర్ట్ లు, సిడి వర్కులు పూర్తి అయ్యాయని, 3 కిలోమీటర్లు కు గాను 2.7 కిలోమీటర్లు సిసి రోడ్డులు పూర్తిచేయబడిందని, పది కిలోమీటర్లు బిటి రోడ్డు పురోగతి లో ఉన్నదని జిల్లా కలెక్టర్ కు ఈ.ఈ. వివరించారు. పనుల పురోగతి పై జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ మిగిలిన రోడ్డు పనులు ఆర్‌బి శాఖ వారు నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకోరావాలని ఈ.ఈ.సహదేవ రెడ్డి మరియు రోడ్డు పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్ ను ఆదేశించారు.

# ఆడపిల్లలను రక్షిద్దాం - ఆడపిల్లలను చదివిద్దాం

పీలేరు అక్టోబర్ 14 ప్రభాతవార్త:

ఆడపిల్లలను రక్షిద్దాం ఆడపిల్లలను చదివిద్దాం (భేటీ బచ్చావో భేటీ పడావో )అని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అన్నారు. అంతర్జాతీయ బాలికా వారోత్చవాల (అక్టోబర్ 11నుండి 18వరకు )సందర్భంగా మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత (బాలికల) పాఠశాల లో డి. ఎమ్. హెచ్. ఓ ఆదేశాల మేరకు విద్యార్థులకు హెచ్. ఎమ్. జయమ్మ అధ్యక్షతన డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మాట్లాడుచు ప్రస్తుతం బాలుర, బాలికల పిల్లల (06సంవత్సరాల లోపు) లింగ నిష్పత్తి మన జిల్లా లో 916 ఉందని అనగా 1000మంది బాలురకు 916 మంది బాలికలు ఉన్నారని అన్నారు. లింగ వివక్షత వల్లనే ఇలా జరుగుతుంది అన్నారు. ఇందుకే గర్భస్త పిండ లింగ నిర్ధారణ చట్టం 1994(పి. సి. పి. ఎన్. డి టి )అమలులోకి వచ్చిందన్నారు. దీని ప్రకారం పుట్టబోయే బిడ్డ ఆడ లేక మగ అని తెలుసు కూవడం చట్ట రీత్య నేరం అని ఈ చట్టాన్ని ఉల్లంగించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. స్కానింగ్ అనే ప్రక్రియ గర్భం లో ఉన్న శిసువు యొక్క ఆరోగ్య పరిస్థితి తెలుసు కూవడానికే తప్ప లింగం తెలుసుకోవడానికి కాదన్నారు. ఆడపిల్ల పుట్టడానికి కారణం మగ వారేననే విషయం అందరికి తెలియాలని సూచించారు.యుక్త వయసు లోని అమ్మాయిలు రక్తహీనతకు గురికాకుండ ఉండేందుకు రోజు మధ్యాహ్నం భోజనం తో పాటు బెల్లం చెక్కి, కోడి గుడ్డు ఇస్తూ రాగి జావ కూడా ఇస్తున్నారని మరియు ప్రతీ గురువారం భోజనం అనంతరం ఐరెన్ ఫోలిక్ ఆసిడ్ మాత్ర కూడా ఇవ్వడం జరుగుతున్నదని తెలిపారు. చేతుల శుభ్రత, రతుస్రావ పరిశుభ్రత తప్పనిసరిగా పాటి ్చాలని అన్నారు.సంవత్సరములో రెండు సార్లు ఆగష్టు, ఫిబ్రవరి మాసాలలో నులిపురుగుల నిర్మూలన చేయడం జరుగుతున్నదని అన్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి మరియు టోల్ ఫ్రీ నంబర్స్ 108,104,1098,181,112,100 మరియు తెలీ మానస్ 14416నెంబర్ కు ఫోన్ చేసి మానసిక ఆరోగ్యం గురించి సలహాలు పొందవచ్చు అన్నారు.బాల్య



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

వివాహ నిషేధ చట్టం 2006ప్రకారం 18సంవత్సరాల లోపు పిల్లలకు వివాహం చేయరాదనీ ఈ చట్టాన్ని అతిక్రమించి పెళ్లిళ్ల చేస్తే చట్టం ప్రకారం శిక్షర్హులు అన్నారు. టేనేజ్ ప్రెగ్నెన్సీ వల్ల వచ్చు అనర్థముల గురించి,ఫోక్స చట్టం గురించి కూడా తెలిపారు.. అనంతరం కర పత్రాలు పంపిణీ చేయడం,అంతర్జాతీయ బాలికా నినాదాలు విద్యార్థులు చే చేయించి ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్. ఎమ్ జయమ్మ,, పీ. ఈ. టి. చిన్నప్పఎమ్. పీ.హెచ్.ఎస్. సుధాకర్, ఎమ్.ఎల్‌హెచ్. గీత, ఏ.ఎన్.ఎమ్‌లు రెడ్డీబి, అమ్మాజీ, ఆశాకార్యకర్త లలిత,ఉపాధ్యాయ బృందం, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## సివిల్స్ ఉచిత శిక్షణకు ట్రిపుల్ ఐటీ విద్యార్థులు..



వేంపల్లె: అక్టోబర్ 14 (ప్రభాత వార్త):

ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ లో యూపీఎస్సీ సివిల్స్ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు కోణం ఫౌండేషన్ ద్వారా ఉచిత శిక్షణ మరియి ఫెలోషిప్ అందించడానికి మరియు ఇంజనీరింగ్ విద్యార్థులు ఉన్నత విద్య కోసం రాసే గేట్ (గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజనీరింగ్) పరీక్షకు సన్నద్ధమయ్యే వారికి ఉచితంగా శిక్షణ అందించడానికి హైదరాబాదులోని ప్రముఖ ఏస్ ఇంజనీరింగ్ విద్యాసంస్థ వారి సహకారంతో ఇడుపులపాయ ట్రిపుల్ ఐటి ఉన్నత విద్య మరియు పోటీపరీక్షల విభాగపు అధికారి డా. డి. కోనప్ప ఆధ్వర్యంలో గత నెలలో విద్యార్థులకు సివిల్స్ పై కోణం పౌండేషన్ ప్రవేశ పరీక్షను మరియు ఏస్ ఇంజనీరింగ్ విద్యాసంస్థ వారి గేట్ ప్రవేశ పరీక్షలు నిర్వహించారు. ఈ ప్రవేశ పరీక్షలలో ఇడుపులపాయ ట్రిపుల్ ఐటి నుంచి కోణం యూపీఎస్సీ ఫెలోషిప్ కి తొమ్మిది మంది విద్యార్థులు మరియు ఏస్ ఇంజనీరింగ్ అకాడమీ వారి గేట్ ఉచిత శిక్షణకు 20 మంది ఎంపికయ్యారు. ఈ రెండు పరీక్షల ఉచిత శిక్షణకు ఎంపికైన విద్యార్థులను డైరెక్టర్ ప్రొఫెసర్ కుమారస్వామి గుప్తా అభినందించారు. ఎంపికైన విద్యార్థులకు కోణం స్వచ్ఛంద సంస్థ ఉచిత శిక్షణ తో పాటు ఫెలోషిప్ కూడా అందిస్తుందని మరియు గేట్ పరీక్ష రాసే విద్యార్థులకు ఏస్ ఎంజనీరింగ్ సంస్థ ఉచిత శిక్షణతో పాటు స్టడీ మెటీరియల్ కూడా ఉచితంగా ఇస్తారు. వీరితోపాటు గేట్ రాసే మరికొంతమంది మెరిట్ విద్యార్థులకు ట్రిబుల్ ఐటీ ఉచితంగా శిక్షణ అందిస్తామని డైరెక్టర్ ప్రొఫెసర్ కుమారస్వామి గుప్తా తెలియజేశారు. ఈ సదావకాశంను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకొని, కష్టపడి చదివి యూపీఎస్సీ సివిల్స్ మరియు గేట్ పరీక్షలలో మంచి ర్యాంకులు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ ప్రవేశ పరీక్షలకు సన్నద్ధమయ్యేవారికి ట్రిపుల్ ఐటీలో ప్రత్యేకంగా ఒక తరగతి గది ఏర్పాటు చేస్తామని, ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తామని డీన్ ఆఫ్ అకాడమిక్ రమేష్ కైలాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉచిత శిక్షణకు ఎంపికైన విద్యార్థులు పాల్గొన్నారు.

## సీపీఆర్ అవేర్‌నెస్ వీక్‌పై అవగాహన సదస్సు

కలికిరి, అక్టోబరు 14, ప్రభాతవార్త:




కలికిరి సామాజిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం సీపీఆర్ అవేర్‌నెస్ వీక్‌పై అవగాహన కార్యక్రమం కలికిరి సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యాధికారి డా.పవన్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం 13వ తేదీ నుంచి 17వ తేదీ వరకు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్తు వైద్య నిపుణులు డా.వెంకటేష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు సీపీఆర్ మీద ఈ వారం అవగాహన కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. సీపీఆర్ అంటే కార్డియో పల్మనరీ రిసిక్షన్ అని ఎవరికైనా గుండె కొట్టుకోవడం ఆగిపోతే ఊపిరి పీల్చుకోవడం లేకపోతే వెంటనే ఛాతి మీద ఒత్తాలని 108కి ఫోన్ చేయాలని తెలిపారు. డా.పవన్‌కుమార్ మాట్లాడుతూ ప్రజల్లో సీపీఆర్ మీద అవగాహన కల్పిస్తామని వైద్య సిబ్బంది దగ్గర సీపీఆర్ అవేర్‌నెస్ ప్రతిజ్ఞ చేయించామన్నారు. ఈ కార్యక్రమంలో డా.వెంకటేష్, డా.శశికుమార్‌రాజు, నర్సులు, వైద్య సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ కాలువలు లేక అవస్థలు

: కొద్దిపాటి వర్షానికే రోడ్డుపై ప్రవహిస్తున్న మురికినీరు

: నాయకులు స్పందించి కాలువలు ఏర్పాటు చేయాలి

: కాలనీవాసుల వినతి

బద్వేలు అర్బన్,అక్టోబర్ 14, ప్రభాతవార్త :



అ డ్రైనేజీ కాలువ

బద్వేలు మున్సిపాలిటీ పరిధి సిద్దవటం రోడ్డు, సుమిత్రానగర్ 16వ వార్డులో కొద్దిపాటి వర్షానికే డ్రైనేజీ కాలువలు పూర్తిస్థాయిలో నిండి రోడ్డుపై మురికి నీరు ప్రవహించడంతో కాలనీవాసులు దోమలు, దుర్వాసనతో అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి అక్కడ నెలకొంది. ఇటీవల పడుతున్న చిన్నపాటి వర్షాలకే సుమిత్రానగర్‌లోని పలు రహదారులలో మురికి కాలువలలోని నీరంతా రోడ్డుపై ప్రవహిస్తూ రోడ్డుపై స్తంబించడంతో ఆ రహదారులలో వాహనదారులు, వృద్దులు, చిన్నారులు,రావాలంటేనే కంపు బాబోయ్ కంపు అంటూ ముక్కు మూసుకో వాల్సిన పరిస్తితి ఏర్పడిందని వా ర్డు ప్రజలు పలువురు స్థానికంగా నాయకులకు, అధికారులకు విన్నవించుకున్నారు. గత ప్రభుత్వంలో వార్డులో కొన్ని ఏరియాలలో సీసీ రోడ్లు చేపట్టారని, మరికొన్ని వీధులలో సీసీ రోడ్ల పనులు మరియు డ్రైనేజీ కాలువలకు ప్రస్తుత ప్రభుత్వం స్పందించి తక్షణమే సీసీ రోడ్డు, డ్రైనేజీలను ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన సేవలందించాలని పలువురు కాలనీ వాసులు విన్నవించుకున్నారు.



### దోమలతో ఇబ్బందులు పడుతున్నాం:

మున్సిపాలిటీ పరిధిలో 16వ వార్డులో ఇటీవల పడిన వర్షాలకు మురికినీరు రోడ్డుపై స్తంబించి వర్షపు నీటిలో కలిసి ఒక్కసారి గా ఒరవడితో ఇంట్లోకి ప్రవహిస్తున్నాయి. కూటమి నాయకులు స్పందించి 16వ వార్డులో డ్రైనేజీ కాలువలు, సీసీ రోడ్లు,మంజూరు చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి. దోమలతో టైఫాయిడ్, డెంగ్యూ, మలేరియా లాంటి జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నాం. నాయకులు వార్డులలో సమస్యలు పరిష్కరించాలి

**- గాండ్ల విజితాకుమారి, 16వ వార్డు వాసి**



### డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలి:

సుమిత్రానగర్‌లో అనేక సంవత్సరాలుగా నివాసం ఉంటూ మున్సిపాలిటీకి చెల్లించాల్సిన కుళాయి, ఇంటిపన్నులు ఎప్పటికప్పుడు చెల్లిస్తున్నాం.ఈ ప్రాంతంలో మున్సిపాలిటీ డ్రైనేజీ కాలువలు సరిగాలేక చిన్నపాటి వర్షానికే మురికినీరు రోడ్డుపైకి చేరి ఇబ్బందులు పడుతున్నాం. కావున అధికారులు చొరవ తీసుకుని డ్రైనేజీ కాలువలు, సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలి

**- కోడూరు విజయమ్మ, 16వ వార్డు, సుమిత్రానగర్**

# వాయు కాలుష్య నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టండి



కడప, అక్టోబర్ 14, ప్రభాతవార్త

కడప నగరంలో వాయు కాలుష్య నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు నేషనల్ క్లియర్ ఎయిర్ ప్రోగ్రాం కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో వాయు కాలుష్య నియంత్రణ అమలుపై ఏర్పాటైన జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ఆదేశాల మేరకు దేశంలోని వాయుకాలుష్యం కలిగిన 132 నగరాలలో కాలుష్య నియంత్రణకు ప్రణాళికబద్ధముగా చర్యలు తీసుకోవాలని ఆదేశించినదన్నారు. వాటిలో కడప నగరం ఒకటని, ఈ ప్రాంతంలో వాయు కాలుష్యం వ్యాపించడంపై మూలకారణాలు తెలుసుకుని, వాటిని నియంత్రించేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికబద్ధంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా కాలుష్య నియంత్రణకు నగరంలో పెద్దఎత్తున మొక్కల నాటే కార్యక్రమాన్ని నిర్వహించాలని, వాహనాల ద్వారా కాలుష్యం వ్యాపించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో వాయు కాలుష్యం వ్యాప్తి చెందే ముఖ్యమైన ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాలలో వాయు కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. నగర ప్రజలకు స్వచ్ఛమైన గాలిని అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. వాయు కాలుష్య నియంత్రపై తీసుకోవలసిన చర్యలపై ప్రజలకు కూడా అవగాహన కలిగించేందుకు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం లో భాగంగా ( ఎన్ ఎ ఏ పి)కడపకు నగరానికి నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఈ నిధులతో కడప మున్సిపల్ కార్పొరేషన్ లో చేపట్టిన వివిధ పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్షి ంచారు. పెండింగ్లో సీసీ రోడ్లు, ప్లాంటేషన్ తదితర పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.కడప నగరంలో వాయు కాలుష్య పర్యవేక్షణకు ఆరు ఆపరేటింగ్ స్టేషన్లు పనిచేస్తున్నాయని తెలిపారు. నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం 2019 సం ప్రకారం వాయు కాలుష్యాన్ని 20!! నుంచి 30!! శాతం తగ్గించాలని లక్ష యంగా నిర్దేశించగా 2024 సంవత్సరానికి సంబంధించి 28!!, 2025 సం అక్టోబర్ వరకు 21 శాతం సాధించామని తెలిపారు.ఈ కార్యక్రమం అనంతరం కడప కాలుష్య నియంత్రణ బోర్డ్ ఆధ్వర్యంలో రూపొందించిన దీవాలి ఎకో ఫ్రెండ్లీ గిఫ్ట్స్ పోస్టర్స్ ను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కడప నగర కమిషనర్ మనోజ్ కుమార్ రెడ్డి, పర్యావరణ ఇంజనీరింగ్ అధికారి సుధా కురుభ, మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ ఈ చెన్నకేశవరెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ పేరుతో ప్రజల వద్ద దోచుకుని తగ్గించినట్లు సంబరాలు చేయడం తగునా

పోరుమామిళ్ల రూరల్, అక్టోబర్ 14 ప్రభాతవార్త:

పట్టణంలో స్థానిక ఎస్టియు భవనంలో రవి అధ్యక్షతన సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో సిపిఐ నూతన ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ ఆత్మీయ అభినందన సభ మంగళవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ మాట్లాడుతూ అనునిత్యం బద్వేల్ నియోజకవర్గంలో సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శిగా పిడుగు మస్తాన్ బాధ్యతలు తీసుకున్న రోజు నుండి ప్రజా సమస్యల కోసం, పార్టీ ప్రతిష్ట కోసం, కార్యకర్తల సమస్యల కోసం ఏ వ్యక్తి నా సమస్య ఉన్నది అన్న పిలవగానే ఎన్ని పనులు ఉన్నా నియోజ కవర్గంలో రాగల వ్యక్తి, సమస్యను పరిష్కరించడంలో ఓపిక ,సహనం, పార్టీ సభ్యుల పట్ల అంకిత భావం కలిగిన పిడుగు మస్తాన్ కు ఏరియా కార్యదర్శి ఎన్నిక అవడం సంతోషం, ఆనందదాయకమన్నారు. అలాగే రాష్ట్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ నెల 16న కర్నూల్ జిల్లాలో ని ఓర్వకల్లు వద్ద జిఎస్టి సంబరాలని , అటహాసంగా కూటమి ప్రభుత్వం చేస్తుండడం సిగ్గుచేటన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం జీఎస్టీ పేరుతో ప్రజలను దోపిడీ చేసి మళ్లీ మీరే జిఎస్టి తగ్గించామని ప్రజలను కల్లబొల్లి మాటలు చెప్పి రకాలు బాలు పలకడం దానికి ప్రజాధనాన్ని లక్షల రూపాయలు ఖర్చు చేయడం ఎంత వరకు సభమని బిజెపి కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించడం జరుగుతుందన్నారు. ఈ రాష్ట్రానికి 11 సంవత్సరాల పరిపాలనలో మీరు ప్రజలకు ఏమి వెలగబెట్టారు ఒకసారి ఆత్మహత్య చేసుకోవాలన్నారు, రాష్ట్రానికి ప్రత్యేక ప్యాకేజీ అన్నారు, కడపకు ఉక్కు ఫ్యాక్టరీ సెయిల్ ఆధ్వర్యంలో నిర్మిస్తామని సాక్షాత్తు శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుమలలో ప్రకటన చేసి చేసింది ఏమీ లేదన్నారు. మరోపక్క రాష్ట్రంలో కులం పేరుతో మతం పేరుతో ప్రాంతాల పేరుతో చిచ్చులు పెట్టడం, ఎలక్షన్ సమీపించు సమయంలో ఏదో ఒక ఇష్యూ ప్రజల పైన రుద్ది ఆ సమస్యతో అందలం ఎక్కడ మా పరిపాలన గొప్పది మా పార్టీ గొప్పదని చెప్పుకోవడం తప్ప రాష్ట్ర ప్రజలకు మీరు మేలు చేసింది గాని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించింది గాని, నిరుద్యోగ సమస్య తీర్చింది గాని, మహిళలకు ఉపాధి కల్పించింది గాని, రైతులకు పురుగుల మందులు, రేట్లు తగ్గించడంలో గాని ఏమి వలగబెట్టింది లేదని వారు ప్రశ్నించారు ఇప్పటికైనా ఈనెల 16వ తేదీన ఆంధ్రప్రదేశ్ పర్యటనలో ఈ రాష్ట్ర ప్రజలకు స్పష్టంగా ఏం ప్యాకేజిస్తారా, ఉక్కు ఫ్యాక్టరీ పరిశ్రమ ఏర్పాటు చేస్తారా, స్వష్టత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు బాలు, సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు , మస్తాన్, సహాయ కార్యదర్శి పివి రమణ, ఇమ్మానియేలు, రవికుమార్, వెంకటరమణ, కేశవ, సఫా, పిరయ్య, జాకో బ్, మహబూబ్ బాషా, షాహిదా, వెంకటేశ్వర్లు, రఫీ, మండల పార్టీ సభ్యులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆర్థిక సామాజిక రంగాల్లో మహిళలు ముందు ఉండాలి

పులివెందుల,అక్టోబర్ 14, ప్రభాత వార్త:

ఆర్థిక సామాజిక రంగాల్లో మహిళలు ముందు ఉండాలి అని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఆర్. ప్రసన్నలత అన్నారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవంలో భాగంగా ఈ నెల 18 వ తేదీ వరకు జరుగుతున్న అంతర్జాతీయ బాలికా దినోత్సవం వారోత్సవాలను పురస్కరించుకొని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఆర్. ప్రసన్న లత మంగళవారం పట్టణ ఆరోగ్య కేంద్రం నగరి గుట్ట పరిధిలోని బ్రాహ్మణ పల్లి హైస్కూల్, మరియు ఎంపీ ఎలి మెంటరీ పాఠశాల నందు అంతర్జాతీయ బాలికా దినోత్సవం పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు శారీరకంగానూ, మానసికంగానూ, సామాజికంగా, ఆర్థికంగా అన్ని రంగాలలనూ ముందంజలో ఉండాలని, వారిపై లింగ వివక్షత చూపరాదని సేవ్ గర్ల్ చైల్డ్ భావనతో ప్రతి ఒక్కరూ వ్యవహరించాలని, బాలికల మరియు బాలుర నిష్పత్తి సమానంగా ఉండేలా చూడాలని తెలియజేశారు. బాలికలకు తమ హక్కుల పట్ల అవగాహన కల్పించడానికి లింగ వివక్షత రూపుమాప డానికి, మహిళా సాధికారత కోసం పోరాటం అనేది బాలికాదినోత్సవం యొక్క ముఖ్య లక్ష్యం అన్నారు. నేనే అమ్మాయిని, నేనే నడిపించే మార్పుని, ఆడపిల్లలను పుట్టనిద్దాం, బతకనిద్దాం, ఎదగనిద్దాం , చదవనిద్దాం, గౌరవిద్దాం అని ఆమె తెలిపారు మరియు గుడ్ టచ్ !!బ్యాడ్ టచ్ మీద పిల్లల కు అవగాహన కల్పించారు. బాలికలలో పోషకాహార లోపం, మానసిక ఆరోగ్యం (ఒత్తిడి, గృహ హింస, పనిభారం), లైంగిక ఆరోగ్యం పట్ల కుటుంబ సభ్యులు అవగాహన కలిగివుండాలని తెలిపారు. స్త్రీలకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించాలని, బాల్య వివాహాలను అరికట్టాలని, నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ కల్పించాలని తద్వారా కుటుంబ, సమాజ, దేశాభివృద్ధి సాధ్యపడుతుంద ని కనుక ప్రతీ ఒక్కరూ బాలికల ఆరోగ్యాన్ని సంరక్షించే బాధ్యతను కలిగిఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు మార్తామ్మ, విజయ భారతి , ఎ న్ మ్స్, సౌభాగ్య,ప్రశాంతిఅ మ్మ న్నీ, చంద్ర కల, ఆశా వర్కర్లు మహాలక్ష్మి, ప్రమీల పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.ప్రసన్న లత

## సొంతింటి కళ నెరవేరేదెన్నడో...

పోరుమామిళ్ల రూరల్, అక్టోబర్14 ప్రభాతవార్త:

బద్వేల్ తాలూకా పోరుమామిళ్ల మండలంలోని కాలవ కట్ట దగ్గర జగనన్న కాలనీ మంగళవారం ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సభ్యులు సందర్శించారు. గత ప్రభుత్వం నిర్మించిన ఈ గృహాలు అసంపూర్తిగా ఉన్నాయి, ఇక్కడ మొత్తము 76 ఇల్లు ఉన్నాయి ఎవరు కూడా ఇక్కడ సంసారం లేరు, ఈ ఇల్లు కట్టేరే కానీ ఇక్కడ ఒక భయానక వాతావరణంగా తయారయింది. ఒక అడవిలో ఉన్నట్లుగా కంపచెట్లు రకరకాల చెట్లతో కట్టిన ఇల్లే కనపడకున్నటువంటి చెట్లు పెరిగిపోయాయని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సభ్యులు సెక్రెటరీ ఫణి రావు ప్రెస్ సెక్రటరీ ప్రవీణ్, జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి లు పేర్కొన్నారు. కరెంటు సౌకర్యం గాని రోడ్డు సౌకర్యం కానీ వాటర్ సౌకర్యం గాని ఇక్కడ ఏవి సరిగా లేవు ప్రజలకు ఏవి అందుబాటులో లేవు ఇక్కడ 76 ఇల్లు లబ్ధి పొందిన వాళ్లు వాళ్ల ఊర్లోనే ఉన్నారని ఇక్కడికి వచ్చి సంసారం చేసే పరిస్థితి లేదన్నారు. ప్రతి రాజకీయవేత్త ఎలక్షన్ ముందు ప్రతి ఇంటి ప్రతి మనిషికి ఓ ఇల్లు అని వాగ్దానాలు చేస్తారు, కానీ వాళ్ల సీటు వాళ్లకు వచ్చిన తర్వాత ప్రజలను పట్టించుకోకుండాన వారి సీటును కాపాడుకుంటారన్నారు. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వ ఖజానాను దుర్వినియోగం చేయకుండా ప్రజల సౌకర్యాలతో కాలనీని సంబంధిత అధికారులు త్వరగా పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వవలసిందిగా కోరారు.



## అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి

### ఉడా ఛైర్మెన్‌కు తెలుగుదేశం నాయకులు విజ్ఞప్తి

మదనపల్లె, అక్టోబర్ 14 ప్రభాతవార్త :

మదనపల్లె నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పికెఎం ఉడా ఛైర్మెన్ డాక్టర్ బిఆర్.సురేష్‌బాబుకు మంగళవారం రాష్ట్ర హాజ్‌కమిటీ సభ్యులు పఠాన్‌ఖాదర్‌ఖాన్, విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రామక్రిష్ణఆచారి, ఏపిఎస్‌ఆర్టీసి 1,2వ డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు నాగూర్‌వల్లి, 9వ వార్డు ఇన్‌చార్జ్ బాబునాయుడు, ముదివేడు అయూబ్‌బాషా, మోహన్‌రెడ్డి, బావాజాన్, కొత్త ఇండ్లు దొరస్వామినాయుడులు పుష్పగుచ్చం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పీకేఎం ఉడా ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలు, అభివృద్ధి పనుల్లో మదనపల్లె ప్రాంతానికి అధిక ప్రాధాన్యత కల్పించాలన్నారు. పీకేఎం ఉడాని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. అనంతరం ఛైర్మెన్ సురేష్‌బాబు మాట్లాడుతూ పీకేఎం ఉడా అభివృద్ధిలో స్థానిక నాయకుల సహకారం ఎంతో అవసరం అన్నారు. అందరి సహకారంతో సంస్థను అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆయన స్పష్టం చేశారు.



ఉడా ఛైర్మెన్‌ను కలిసిన టిడిపి నాయకులు

## పేద వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ అంబేద్కర్

దువ్వూరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త:

ది బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తెలుగు గంగా బంగ్లాలో 69వ బౌద్ధ దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు అజయ్ బాబు మాట్లాడుతూ బౌద్ధ సత్య డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1956 అక్టోబర్ 14వ తేదీన 6 లక్షల మందితో బౌద్ధ దీక్ష తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా తెలుగు గంగా బంగ్లాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి దిశా, నిర్దేశం చూపుతూ 20 సంవత్సరాలు సుదీర్ఘ అన్వేషణ చేసి జన్మతా తనకు ఉన్న హిందూ మతాన్ని బుద్ధి పూర్వకమైన ఆలోచనలతో ప్రతి భారతీయుడు సమానత్వం, స్వేచ్ఛను అందరూ సమానంగా పొందాలన్నా ఉద్దేశంతో బౌద్ధ మతం స్వీకరించడం జరిగిందన్నారు. స్వేచ్ఛ, సమానత్వం కోరుకునే ప్రతి భారతీయుడు బౌద్ధాన్ని గుర్తించి ఆచరించడం ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వారితో పాటు బుద్ధిస్టు సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుని ద్వారా బౌద్ధ దీక్షను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దుర్గన్న, సోమన్న, వెంకటన్న, ఓబులేసు, జయరాం, వెంకటసుబ్బయ్య, గౌస్ పీర్ పాల్గొన్నారు.



## వైకాపా పట్టణ అధ్యక్షుని పరామర్శించిన ఎంపీ



పులివెందుల,అక్టోబర్ 14, ప్రభాత వార్త:

పులివెందుల పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, ఆయన సోదరుడు గంగిరెడ్డి లను మంగళవారం ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి పరామర్శించారు. రెండు రోజుల క్రితం కడప నుంచి పులివెందులకు కారు లో వస్తుండగా వేముల మండలం గొందిపల్లె గ్రామ సమీపంలో జరిగిన ప్రమాదంలో గాయపడిన హాల్ గంగాధర్ రెడ్డి మరియు అతని సోదరుడికి గాయాలు అయిన విషయం విధితమే. విషయం తెలుసుకున్న ఎంపీ అవినాష్ రెడ్డి నివాసానికి వెళ్లి గంగాధర్ రెడ్డిని ,గంగిరెడ్డిని పరామ ర్శించి ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునీ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధైర్యపడవద్దని అండగా మేమున్నామని ఎంపీ అవినాష్ రెడ్డి వారికి భరోసా ఇచ్చారు. దేవుని దయవల్ల ఎలాంటి ప్రమాదం జరగలేదని , బాగా విశ్రాంతి తీసుకొని తొందరగా కోలుకోవాలని ఆయన అన్నారు.

## మస్తాన్ ఖాదర్‌వల్లి దర్గాలో ఉరుసు గంధం

రామసముద్రం అక్టోబర్ 14 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని దిగువపేట సమీపంలో ఉన్న దివానే మస్తాన్ ఖాదరీ వల్లి దర్గాలో 62 వ గంధపు మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇండియన్ పెట్రోల్ బంక్ నుండి దర్గా వరకు విద్యుత్ దీపాలతో అలంకరణ చేసి దర్గాను పలు రకాల పుష్పాలు బెంగళూరు నుండి తెప్పించి దర్గాను అలంకరించి మంగళవారం సాయంత్రం గంధం మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దర్గాలో వీరికుటుంబ సభ్యులు మతపెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రాత్రి దర్గాలో కర్ణాటక నుండి విచ్చేసిన మతబోధకులు కవ్వాలి పాటలు నిర్వహించారు. ఈ దర్గావేడుకలను తిలకించడానికి విచ్చేసిన హిందూ ముస్లిం సోదరులకు దర్గా కమిటీ సభ్యులు అన్నదానం నిర్వహించారు.

## నకిలీ మద్యాన్ని అరికట్టండి : మాజీ ఎమ్మెల్యే

పీలేరు అక్టోబర్ 14 ప్రభాతవార్త :

టీడీపీ పెద్దల సహకారంలో రాష్ట్రంలో నకిలీ మద్యం తయారీ జరిగిందని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం పీలేరు ఎక్సైజ్ కార్యాలయం వద్ద నకిలీ మద్యాన్ని అరికట్టాలనే డిమాండ్తో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కేవలం స్పిరిట్, రసాయనాలతో నకిలీ మద్యం తయారీ చేసి పుపులర్ బ్రాండ్లను తలపించేలా బాటిళ్లపై నకిలీ లేబుల్స్ అంటించి సరఫరా చేయడం చూస్తుంటే చాలా ఆందోళన కలుగుతోందన్నారు. ములకలచెరువు, ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో భారీ స్థాయిలో కుటీర పరిశ్రమను తలపించేలా యంత్రాలు బయటపడ్డాయన్నారు. గత కొన్ని నెలలుగా నెల్లూరు. విజయవాడ, ఏలూరు, పాలకొల్లు, పరవాడ ప్రాంతాల్లో నకిలీ మద్యం పట్టుపడినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి 121 మంది నకిలీ మద్యం వల్ల మరణించినట్లు ప్రచార మాధ్యమాల ద్వారా తెలిసిందన్నారు. గత ప్రభుత్వం పారదర్శకంగా లిక్కర్ విధానం అమలు చేసిందని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం గత మద్యం విధానాలు రద్దు చేసి వెన్నపులు పెంచడం తోపాటు ప్రయివేట్ వారికి అప్పగించిందన్నారు. ఎటు చూసినా బెల్టుషాపులు ఏర్పాటు అయ్యాయని తెలిపారు. నకిలీ మద్యంతో ఒక్క ఏడాదిలో రూ.5,280 కోట్లు టీడీపీ ముఠా దోచుకున్నట్లు ప్రచారం జరుగుతోందని చెప్పారు. నకిలీ మద్యం తయారీపై తక్షణమే సీబీఐతో దర్యాప్తు చేపట్టాలని కోరారు. అనంతరం ఎక్సైజ్ ఎస్పీ చైతన్యకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సతీష్రెడ్డి, జెడ్పీటీసీ ఎ.టి. రత్నశేఖర్రెడ్డి. పార్టీ మండల కన్వీనర్లు దందు జగన్మోహన్రెడ్డి. వెంకటరమణారెడ్డి, . శివకుమార్ రెడ్డి, ముక్తియార్, నాయకులు హబీబ్ బాషా, చంద్రారెడ్డి, అమరనాథరెడ్డి, మహితాంనంద్, పెద్దోదు హరిత ఎస్.వి. చలపతి రాహుర్రెడ్డి, చక్రధర్, బుల్లెట్ శేఖర్, మధుసూదన్రెడ్డి నాకే వెంకటరమణారెడ్డి, వి.పి. రమేష్ రెడ్డి. కాలనీ చిన్న, ఉదయ్ కుమార్. షాకీర్, మునిర్, అబీద్, వాపూద్, ఉబేదుల్,అబ్దుల్ కలీమ్. నీళ్ల భాస్కర్ నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న దృశ్యం

## రోడ్డు ప్రమాదంలో భార్య భర్తకు గాయాలు

సుండుపల్లి, అక్టోబర్ 14,ప్రభాతవార్త:

మండల పరిధిలోని భాగంపల్లి సమీపంలో మంగళవారం ఉదయం రెండు ద్విచక్ర వాహనములు ఢీకొన్నాయి. ఈ సంఘటనలో షేక్ గఫూర్ ( 65), షేక్ రహజాన్ (60) అనే ఇద్దరు భార్యాభర్తలు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని స్థానికులు 108 లో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స చేసి మెరుగైన చికిత్స కోసం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు.

## శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించడానికే

### చెకుముకి సైన్స్ సంబరాలు



పులివెందుల,అక్టోబర్ 14, ప్రభాత వార్త:

విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలను పెంపొందిం చేందుకే జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న 8, 9, 10 తరగతుల విద్యార్థుల కోసం ఖిచెకుముకిఖి పేరుతో శాస్త్రీయ పరీక్షలు నిర్వహించబడు తున్నాయనీ పులివెందుల విభాగపు అధ్యక్షుడు శివరామి రెడ్డి అన్నారు. పులివెందుల నగరంలోని అహోబిల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం చెక్ ముఖి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు రెడ్డి, జన విజ్ఞాన వేదిక నాయకులు సనావుల్లా, శివరాం, బాల బయన్న, గపూర్, అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ, "చెకుముకి పరీక్షలు విద్యార్థుల్లో మేధో శక్తిని, శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించడానికి ఎంతగానో ఉపయోగప డతాయనీ ఈ నెల 18వ తేదీన పాఠశాల స్థాయిలో జరిగే ఈ పరీక్షలలో అందరూ తప్పకుండా పాల్గొనాలని విద్యార్థులను కోరారు. పాఠశాల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మండల స్థాయికి ఎంపిక చేసి పంపే బాధ్యతను పాఠశాల యాజమాన్యం చూస్తుందని ఆయన వెల్లడించారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు శాస్త్రీయ అవగాహనను కల్పించడంలో, సైంటిఫిక్ పరిశోధనలను నేర్పించడంలో ముందంజలో ఉందని, పిల్లల భవిష్యత్తుకు ఉపయోగపడే అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోందని జన విజ్ఞాన వేదిక నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ ఆసక్తిని, ఆలోచనా శక్తిని పెంపొందించేందుకు జన విజ్ఞాన వేదిక కృషి చేస్తోందనీ అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసేందుకు వైసిపి కుట్రలు

### పార్లమెంటరీ నేత ఆర్‌జె.వెంకటేష్

మదనపల్లె, అక్టోబర్ 14 ప్రభాతవార్త :

కూటమి ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసేందుకు వైసిపి కుట్రలు పన్నుతోందని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్ జె.వెంకటేష్ తెలిపారు. మంగళవారం నిమ్మనపల్లె సర్కిల్ నందుగల పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన మైనార్టీ వర్గాల శ్రేయస్సు కోసం ఎన్‌టిరామారావు పార్టీ స్థాపించారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారధ్యంలో ప్రపంచంలోనే టిడిపికి ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. ఇటీవల మొలకలచెరువు కల్తీ మద్యం తయారీకి సంబంధించి నియోజకవర్గ ఇన్‌చార్జ్ జయచంద్రారెడ్డి ప్రమేయం ఉందని పార్టీ సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. కల్తీ మద్యం తయారీలో ఎ-1గా ఉన్న జనార్ధన్‌రావు మాజీ మంత్రి జోగి రమేష్ ఆదేశాల మేరకే మద్యం తయారుచేయడం జరిగిందని వాగ్మూలంలో పోలీసులు తెలిపారన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి చెంపపెట్టు లాంటిదన్నారు. వైసిపి హాయంలోనే కల్తీ మద్యం జోరుగా జరిగిందన్నారు. ఇప్పటికైనా వైసిపి నాయకులు వాస్తవాలు గ్రహించి మాట్లాడాలని హితవు పలికారు. గత ప్రభుత్వమే మద్యం విధానాన్ని భ్రష్టు పట్టించిందన్నారు. ఈ కార్యక్రమంలో గండికోట రమేష్‌బాబు, మల్లికార్జున, షేక్ ఇమాంసాహెబ్, మాజీ సర్పంచ్ లక్ష్మన్న, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

## పర్యాటకుల ప్రాణాలతో చెలగాటం వద్దు

### - డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ డిమాండ్

జమ్మలమడుగు, అక్టోబరు 14, ప్రభాతవార్త:

మైలవరం మండలం గండికోట జలాశయంలో పర్యాటకుల ప్రాణాలతో చెలగాటం ఆడే విధంగా బోటింగ్ ఉందని అనుమతులు లేకుండా నడుస్తున్న బోటింగ్ రద్దు చేయాలని సంబంధిత వారిపై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ డిమాండ్ చేశారు. జమ్మలమడుగులో మంగళవారం స్థానిక ఎన్జీవో కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ గండికోట జలాశయంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా బోటింగ్ నిర్వహణ జరుగుతున్నదని దీనిపై పర్యాటక శాఖ, జలాశయం అధికారులు విచారణ జరిపి చర్యలు చేపట్టాలన్నారు. బోటు మళ్లీ నడుస్తున్నదంటే అనేక అనుమానాలకు తావిస్తున్నట్లుందన్నారు. ఇప్పటికైనా అనుమతులు లేకుండా అందిస్తున్న ప్రైవేటు బోటింగ్ నిర్వహణపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎల్లయ్య, తులసీశ్వర్ పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఐటీ విద్యార్థులకు ఉద్యోగాలు







ప్రొద్దుటూరు క్రైం, అక్టోబరు 14, ప్రభాతవార్త:

సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం హైదరాబాదుకు చెందిన ప్రముఖ కంపెనీ జెంట్రీల్యాబ్స్ వారు బీటెక్ ఫైనలియర్ అన్ని బ్రాంచ్‌ల విద్యార్థులకు ఏఐ/ఎమ్మెల్ ఇంజినీర్ ఉద్యోగాలకు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో సీఎస్ఈ బ్రాంచ్ నందు హెప్సీ బా, తేజశ్రీ, గురుజ్యోష్ణ, మహమ్మద్ జాఫర్‌లు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ డా.పాండురంగన్ రవి తెలిపారు. ఎంపికైన వారికి ఏడాదికి రూ.4లక్షలు వేతనం ఇవ్వడం జరుగుతుందని టీపీవో సునీల్ తెలిపారు. ఈ సందర్భంగా ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీర కల్యాణ్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డా.ఎ.వెంకటేశ్వరరెడ్డి, హెచ్‌ఓడీలు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

## ఉపాధి వేతనదారులు ఈకేవైసి చేయించుకోవాలి

కురబలకోట, అక్టోబర్ 14 ప్రభాతవార్త :

ఉపాధి వేతనదారులు అందరూ ఈకేవైసి చేయించుకోవాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు వెంకటరత్నం తెలిపారు. కురబలకోట మండలం తెట్టు గ్రామంలో జరుగుతున్న ఈకేవైసి కార్యక్రమాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి పథకంలో లబ్దిపొందుతున్న ప్రతి వేతనదారులు, రైతులు తప్పనిసరిగా ఈకేవైసి చేయించుకోవాలని లేని పక్షంలో జాబ్‌కార్డు రద్దు అవుతాయన్నారు. ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని సూచించారు. అన్నమయ్య జిల్లాలో ఇప్పటి వరకు 45శాతం ఈకేవైసిని పూర్తి చేశామని మరో నాలుగు రోజుల్లో 75శాతం పూర్తి చేయాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపిడి నందకుమార్‌రెడ్డి, సిఎల్ఆర్‌సి కోఆర్డినేటర్ చందన, ఏపిఓ సుబ్రమణ్యం, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.



ఈకేవైసి కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న వెంకటరత్నం

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

పీలేరు, అక్టోబర్ 14 ప్రభాతవార్త:

పీలేరు లయన్స్ క్లబ్ ప్లాటినం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించినట్లు లయన్స్ క్లబ్ ప్లాటినం ప్రెసిడెంట్ జి. రమేష్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక ఆర్యవైశ్య కల్యాణమండపంలో తిరుపతి అమర హాస్పిటల్, అగర్వాల్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో వివిధ జబ్బులకు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 50 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చరణ్, డాక్టర్ సుమంత్, లయన్స్ క్లబ్ ప్లాటినం కార్యదర్శి సురేష్, కోశాధికారి శివమణి, సభ్యులు సంజీవరెడ్డి, వేణుగోపాల్, రాజగోపాల్ రెడ్డి. ప్రకాష్ పాల్గొన్నారు.



మందులు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

## మోడీ ,చంద్రబాబు రాయలసీమకు తీరని ద్రోహం చేశారు

వేంపల్లి: అక్టోబర్ 14 (ప్రభాత వార్త):

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ,ముఖ్యమంత్రి చంద్రబాబు రాయలసీమకు తీరని ద్రోహం చేశారని, రాయలసీమకు నవ మోసాలు చేశారని, రాయలసీమలో బహిరంగ సభ ఏర్పాటు చేసే నైతిక హక్కు వారికి లేదని, కనీసం కర్నూలు బహిరంగ సభలోనైనా రాయలసీమ సమస్యలపై వారు స్పందించాలని రాజ్యసభ మాజీ సభ్యులు , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు.1937 నాటి శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం రాజధాని, హైకోర్టులో ఒకదానిని సీమలో ఏర్పాటు చేయాలని, కానీ మోడీ, చంద్రబాబు పాలనలో ఆ రెండింటిలో ఒకటి కూడా సీమలో ఏర్పాటు చేయకుండా రాయలసీమకు తీరని ,శాశ్వత అన్యాయం చేశారని తులసిరెడ్డి ధ్వజమెత్తారు. రాష్ట్రంతో పాటు రాయలసీమకు ప్రత్యేక హోదా సంజీవని లాంటిదని, అది హక్కు అని, భిక్ష కాదు అని అయినప్పటికీ 11 సంవత్సరాలుగా ప్రత్యేక హోదా అమలకు నోచుకోలేదని ఆవేదన వెలిబుచ్చారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో సెక్షన్ 46 సబ్ సెక్షన్ 3 ప్రకారంగా రాయలసీమ , ఉత్తరాంధ్రకు కేంద్ర ప్రభుత్వం బుందేల్ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ నిధులు ఇవ్వాలి. ఆ నిధులు ఇవ్వకుండా మోడీ ప్రభుత్వం రాయలసీమకు అన్యాయం చేసింది. రాయలసీమ సమగ్రాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని గతంలో కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 2008 సంవత్సరంలో కడప, రాయచోటి ,మదనపల్లి ,బెంగళూరు నూతన బ్రాడ్ గేజ్ రైలు మార్గాన్ని మంజూరు చేసి కొంత వరకు పూర్తి చేసింది .మోడీ ప్రభుత్వం ఆ రైలు మార్గాన్ని రద్దు చేసింది. ఈనెల 16వ తేదీన రాయలసీమలోని కర్నూలులో భారీ బహిరంగ సభ నిర్వహించే నైతిక హక్కు ప్రధానమంత్రి మోడీకి గానీ, ఇటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు గాని లేవని తులసి రెడ్డి ధ్వజమెత్తారు.



## మద్యం షాప్ లో డిజిటల్ సిస్టం

పీలేరు అక్టోబర్ 14 ప్రభాతవార్త:

నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధిలో ముందుకు వెళుతున్నది గత వైసిపి ప్రభుత్వం లాగా సొంత బ్రాండ్లతో మద్యాన్ని తయారుచేసి ప్రజల ప్రాణాలను హరించారు ప్రజల ధనాన్ని దోచుకున్నారు. అందుకే మద్యం షాపుల్లో ఎక్కడ కూడా డిజిటల్ సిస్టం లేకుండా పూర్తి నగదుగా దోచుకున్నారు. నాడు మూత పడిన వారి మద్యం కొంతకాలం వేచి చూచి అదే కల్తీ మద్యం ద్వారా కొంత మంది నీ ప్రలోభ పరచుకుని తిరిగి ధనాన్ని దోచుకోవడానికి ప్రయత్నించారు. కానీ చంద్రబాబు నాయకత్వం లోని ప్రభుత్వం ఆ మద్యాన్ని పట్టుకుని కేసులు పెట్టి ఎవరైతే మద్యాన్ని తయారు చేస్తున్నారు వారి మీద కేసులు పెట్టడం జైలుకు పంపడం మరి కొంతమంది మందిని పట్టుకోవడానికి ప్రత్యేక దర్యాప్తు సంస్థను నియమించడం ద్వారా ఈ ప్రభుత్వం చిత్తశుద్ధిని కనబరిచింది సమాజ శ్రేయస్సు కోసం ప్రభుత్వాన్ని నడుపుతున్న కూటమి నాయకత్వానికి మచ్చ తేవడానికి వైసిపి నాయకులు ప్రయత్నాలు చేయడం తగదని గతంలో మీ ప్రభుత్వంలో చేసిన అక్రమార్చనను గుర్తుకు చేసుకోవాలని కోరుతూ టిడిపి ఎక్స్ వైస్ ప్రెసిడెంట్ పోలిశెట్టి సురేంద్ర, అలియాస్ (సాపల సూరి) అన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి



పులివెందుల,అక్టోబర్ 14 ప్రభాత వార్త:

వచ్చే ఏడాది జనవరిలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సంసిద్ధం కావాలని కడప జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం పులివెందుల పట్టణంలోని తన నివాసం నందు ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి వినతలను స్వీకరించారు. అదేవిధంగా త్వరలో వచ్చే ఏడాది జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్సిపాలిటీ నందు వైకాపా విజయం సాధించేందుకు తీసుకోవలసిన చర్యలపైన వార్డుల వారీగా సమీక్ష నిర్వహించారు. పులివెందుల మున్సిపల్ పరిధిలోని వార్డులలోని ప్రధాన నాయకులను పిలిపించుకుని వారితో ఎన్నికల్లో ఎటువంటి ప్రణాళికలు చేపట్టి విజయానికి సుగమం చేసుకోవాలో చర్చించారు. అనంతరం ఉపాధి హామీకి రైతుల యొక్క పొలం పనులను అనుసంధానం చేయాలని వినతిపత్రాన్ని ఎంపీ అవినాష్ రెడ్డికి మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ సర్వోత్తమ్ రెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ఎటువంటి భయాందోళనకు గురికావద్దని పార్టీ అండగా ఉంటుందని వైఎస్ జగన్మోహన్ రెడ్డి కార్యకర్తల సంక్షేమం కోసం ఎంతవరకైనా పోరాడేందుకు సిద్ధంగా ఉండాలని మాకు ఆదేశాలు జారీ చేశారని ఆ మేరకు కార్యకర్తల సంక్షేమమే మా కర్తవ్యం గా ముందుంటామన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి వైకాపా దెబ్బ ఏంటో ప్రజలు ఓటు అనే ఆయుధంతో తగిన బుద్ధి చెప్తారన్నారు. కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి కూటమి ప్రభుత్వ అరాచకాలను వారి దృష్టికి తీసుకెళ్లి జగనన్న పాలనలో జరిగిన మంచిని ప్రజలకు అర్థమయ్యేలా చేయాల్సి న బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, వార్డుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


**పేరు మార్పు**

షేక్ హాఫీజా, తండ్రి షేక్ రఫీక్,గతంలో అని పిలిచేవారు. D.No.10/1039, మట్టి పెద్దపులి వీధి, కడప, వైఎస్ఆర్ జిల్లా, **షేక్ హాఫీజ** (పాత పేరు) **హాఫిజా** (కొత్త పేరు)గా మార్చడమైనది.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ

ప్రొద్దుటూరు అక్టోబర్ 14 ప్రభాతవార్త




రాష్ట్రంలో మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణలో భాగంగా ప్రొద్దుటూరులో 70 వేల మందికి పైగా సంతకాలు సేకరిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక శివాలయం కూడలిలో ఆయన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముదట ఆయనే స్వయంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తయారుచేసిన సంతకాల ఫార్ములా పై మొదటి సంతకం చేశారు ఈ సందర్భంగా ఆయన మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని మెడికల్ కాలేజీ లను పిపిపి ద్వారా ప్రైవేటు పరం చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రొద్దుటూరులోని శివాలయం సర్కిల్ వద్ద సంతకాల సేకరణ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తమ వంతుగా ప్రొద్దుటూరు నియోజకవర్గం నుంచి స్వచ్ఛందంగా సుమారు 70 వేల మంది నుంచి సంతకాలను సేకరించేలా ప్రణాళిక చేసుకున్నామన్నారు. ఈ సంతకాల సేకరణ పూర్తి చేసుకొని మొత్తం సంతకాల పత్రాలను గవర్నర్కు అందించి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణలను నిర్మించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడం వల్ల పేద విద్యార్థులకు చదువుకునే పరిస్థితి దరిదాపుల్లో ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వాన్ని నిర్ణయం వల్ల ఎంతోమంది పేద విద్యార్థులు అవకాశాలను పోగొట్టుకునే అవకాశం ఉందన్నారు. తక్షణమే ప్రైవేటుపర నిర్ణయాన్ని విరమించుకొని ప్రభుత్వమే మెడికల్ కాలేజీలను నడిపించాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే కోటి సంతకాల సేకరణ ఉద్యమమే కాకుండా భవిష్యత్తులో పోరాటం ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. అంతేకాకుండా భవిష్యత్తులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన వెంటనే మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం నుండి ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ప్రభుత్వ రాష్ట్ర ప్రభుత్వమే మెడికల్ కాలేజీ లను కొనసాగిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు సీఎం దావూద్ యువ యువజన విభాగం సభ్యులు మరియు అనుబంధా విభాగ సంఘాల అధ్యక్షులు వైసీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హామీలను నెరవేర్చి పర్యటించాలి

పోరుమామిళ్ల రూరల్, అక్టోబర్ 14 ప్రభాతవార్త:



రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తానని వెంకన్న సాక్షిగా హామీ ఇచ్చి మాట, మిత్రులను మార్చి ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర ప్రజలను ఏ మారుస్తున్నా ప్రధాని మోదీ ఆంధ్రప్రదేశ్లో పర్యటించే హక్కు కోల్పోయారని ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చి రాష్ట్రంలో పర్యటించాలని లేదంటే వెనక్కి వెళ్లాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పీసీసీ సభ్యులు అన్వర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ప్రధాని ఇచ్చిన హామీలన్నీ గాలికి వదిలేశారని, ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. గత ఎనిమిదేళ్లుగా జీఎస్టీ పైన తీసుకున్న రుసుం ఏ దోస్తుకు వెళ్ళిందో దేశ ప్రజలకు చెప్పాలన్నారు. ప్రత్యేక హోదా హామీ నెరవేరిస్తేనే ఇక్కడ పర్యటించే అర్హత ఉందని లేదంటే వెనక్కి వెళ్లాలని ఆయన డిమాండ్ చేశారు.

## కల్తీ మద్యంపై సిబిఐ చేత విచారణ చేపట్టాలి

పోరుమామిళ్ల రూరల్, అక్టోబర్ 14ప్రభాతవార్త:



ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సిబిఐ చేత విచారణ చేపట్టాలని మాజీ పంచాయతీ రాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మొలకలచెరువు దగ్గర కల్తీ మద్యం ఫ్యాక్టరీతో పాటు కోట్ల విలువ చేసే కల్తీ మద్యం దొరకడం అక్కడం, టిడిపి ఇంచార్జ్ జయ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో అద్దేపల్లి జనార్దన్ రావుకు టిడిపి పెద్దల లింకులు ఉన్నట్లు బహిర్గతం కావడంతో తమ పేర్లు ఎక్కడ బయటికి వస్తాయని ముఖ్య నేతలు హడలి పోతున్నారన్నారు. చంద్రబాబు నెల్లూరులో మాట్లాడుతూ నకిలీ మద్యంతయారు చేసిన విక్రయించిన వారికి అదే చివరి రోజు అని చెప్పడం చూస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. ఇప్పుడు జనార్దన్ రావుతో వైసిపి నాయకుడు పేరు చెప్పడం చూస్తుంటే. ఈ ప్రభుత్వంపై వచ్చిన చెడ్డ పేరును ఇతరులపై వేసేదానికి కుట్ర చేస్తున్నారని అర్థమవుతున్నది కావున సిబిఐతో విచారణ చేపట్టాలని. సిట్ వల్ల ముఖ్యమైన నేతలు బయటపడతారని, అమాయకులైన వారిపై కేసును పక్కదోవ పట్టించేదానికి చేస్తున్న కుట్రని స్పష్టంగా తెలుస్తోందన్నారు.

## సిపిఆర్పై ప్రజలకు అవగాహన

పెనగలూరు అక్టోబర్ 14 ప్రభాతవార్త



మండలంలో ఉన్న ఏ పీ మోడల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు నిర్వహించారు ఆపత్కాలంలో ఎవరైనా అపస్మారక స్థితిలోకి పోయినప్పుడు సహచరులు వారిని ప్రాణాపాయం నుండి కాపాడేందుకు తీసుకోవాల్సిన సిపిఆర్ విధానాన్ని వివరిస్తూ బుధవారం ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాల విద్యార్థులు కంబాలకుంట గ్రామ ప్రజలకు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలలో భాగంగా యూనిట్ వన్ విద్యార్థులు 2 రోజు కార్యక్రమాల్లో కంబాలకుంట ప్రజలకు ఆరోగ్య సమస్యలు పరిరక్షణపై అవగాహన కల్పించారు.

## రీ సర్వేను పరిశీలించిన డిప్యూటీ డైరెక్టర్

ముద్దనూరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త:



మండలంలోని రాఘవాపురం, వేల్పుచర్ల గ్రామాలలో రెవెన్యూ సిబ్బంది చేపట్టిన భూముల రీ సర్వే ప్రక్రియను మంగళవారం రీసర్వే డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులరెడ్డి పరిశీలించారు. అనంతరం కొత్తపల్లె గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని సర్వేయర్లకు తగు సూచనలు సలహాలు చేశారు. స్టేజి త్రి భూముల రీ సర్వే ప్రక్రియలో ఎటువంటి తారతమ్యభేదం లేకుండా క్షుణ్ణంగా పరిశీలించి సర్వే నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రి సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ మురళీకృష్ణ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే పుల్లయ్య, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ హరి, డివిజన్ పరిధిలోని రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

## భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలి

ముద్దనూరు,అక్టోబర్ 14, ప్రభాతవార్త:



మండలంలోని పేనికలపాడు, రాజగురువాయపల్లె గ్రామాలలో మంగళవారం భూసార పరిరక్షణ, భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా రైతులు పంటలు సాగు చేయాలని అవగాహన సమావేశాన్ని జిల్లా వనరుల డిడిఏ నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినట్లు మండల వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పంటలు సాగు చేసే ముందు తమ భూమిలో భూసార పరీక్షలు నిర్వహించుకుని భూసార ఫలితాల అనుసారంగా పంటలకు ఎరువులు అందించాలని రైతులకు సూచించారు. రైతులు ఈ విధానాన్ని అనుసరిస్తే భూమి సారవంతమై అధిక దిగుబడులు పొందవచ్చునని భూసార పరీక్షల ఆవశ్యకతను వివరించారు. అనంతరం రైతులకు భూసార పరీక్షల పత్రాలలో పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు పట్నం పద్మజ, కె.సుచిత్ర గ్రామ వ్యవసాయ సహాయకులు సందీప్,నాగ మణి పకృతి వ్యవసాయ సిబ్బంది రామ సుధ,సచివాలయ సిబ్బంది యాసిన్, అచ్యుత్, శ్వేతా, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మహిళను ఢీకొన్న ఇనోవా వాహనం

ముద్దనూరు,అక్టోబర్14, ప్రభాతవార్త:



మండల పరిధిలోని కడప తాడిపత్రి ప్రధాన జాతీయ రహదారిలో కొత్తపల్లె గ్రామ సమీపంలో మంగళవారం అదే గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ ప్రమీల రోడ్డు దాటుతుండగా ప్రమాదవశాత్తు ఇన్నోవా కారు ఢీకొన్నట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు 108 సిబ్బందికి సమాచారం ఇవ్వగా సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని గాయపడిన మహిళలు ప్రథమ చికిత్స అందిస్తూ ప్రొద్దుటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు పేర్కొన్నారు.

## మట్టి నమూనాలు చేయించుకోవాలి

తొండూరు అక్టోబర్ 14 ప్రభాతవార్త :



స్థానిక తొండూరు మరియు మల్లెల గ్రామాలలో పంట భూములకు భూమి యొక్క మట్టి పరీక్ష తప్పకుండా చేయించుకోవాలని రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడమైనది. ఈ పరీక్షల ద్వారా రైతు తమ పొలంలో ఉన్న లవణాలను సరిచూసుకొని ఎరువులను వాడవలసి ఉంటుందని తెలిపారు. భూమి లోపల ఉన్నటువంటి పోషకాలు రోజురోజుకు తగ్గిపోతు ఉన్న ఎడల రైతులు తమ భూమిలో పోషకాలను వేసుకొని మంచి పంట దిగుబడులను సాధించాలని తెలిపారు. అలాగే రైతులు తమ యొక్క పంట పొలాలలో మట్టి నమూనాలు సేకరించి 2025 మట్టి పరీక్ష వివరాలను రైతులకు అందజేయడం జరిగినది.ఈ సమావేశంలో భాగంగా మగ్రిపాటి నాగరాజు ఏడిఏ ఎం ఎస్ టి ఎల్ శి.పద్మజా , రీ.సుచిత్ర మండల వ్యవసాయ అధికారి .రాజు తొండూరు మండలంలోని మల్లెల బూచుపల్లి తొండూరు, ఇనగలూరు రైతులందరు పాల్గొని మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ,వెలుగు సిబ్బంది మరియు రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కాలేజీలో విద్యార్థినులకు వక్తృత్వ పోటీ

కడప అక్టోబర్ 14, ప్రభాతవార్త



ప్రభుత్వం స్టార్టప్ ఇండియా, మేకిన్ ఇండియా, బేటీ బచావో, బేటీ పడావో వంటి పథకాల ద్వారా యువతులను ప్రోత్సహిస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్ డా.జి.రవీంద్రనాథ్ అన్నారు. స్థానిక ఆర్ట్స్ కాలేజీలో ఎల్ఐసి శ్రామిక మహిళా విభాగం, మహిళా సాధికార విభాగం నిర్వహించిన వక్తృత్వ పోటీలను ఆయన ప్రారంభించారు. యువతులు చదువు, నైపుణ్యాలు, ఆరోగ్యంపై దృష్టి పెట్టి, శ్రమతో ఉన్నత స్థానాలు సాధించాలని సూచించారు. డా.సులోచన, డా.వై.సావిత్రి మాట్లాడుతూ, ఒక మహిళ ఎదిగితే ఒక తరం ఎదుగుతుందన్నారు. ఎల్ఐసి యూనియన్ ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి, మహిళా కన్వీనర్ వసుప్రద తెలిపిన వివరాల ప్రకారం, ఈ కార్యక్రమం ఎఐఐఇఎ ప్లాటినం జూబ్లీలో భాగం కాగా, విజేతలకు ఈ నెల 18న కడపలో జరిగే శ్రామిక మహిళా సదస్సులో బహుమతులు అందజేస్తారు. చదువుకున్న యువతుల ముందున్న అవకాశాలు సవాళ్లు" అనే అంశంపై జరిగిన వక్తృత్వ పోటీలో సయ్యద్ తహసీన్, ఖుషి మహమ్మద్, సాలిక మొదటి మూడు స్థానాలు సాధించగా, సమీనా, మహేశ్వరీ, భాగ్యలక్ష్మి కన్సోలేషన్ బహుమతులు పొందారు. అధ్యాపకులు కల్పన, అనిత, షాహిన్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

## ప్రైవేట్ బ్యాంకులను జాతీయకరణ చేయాలని నిరసన

ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 14 ప్రభాతవార్త:




అఖిలభారత బ్యాంకు ఉద్యోగుల సమాఖ్యకి అనుబంధ సంస్థ అయిన అఖిలభారత ప్రైవేట్ బ్యాంకు ఉద్యోగుల సెల్ ఇచ్చిన పిలుపు మేరకు దేశవ్యాప్త నిరసనలో స్థానిక గిద్దంగి వీధిలోని కర్ణాటక బ్యాంక్ బ్యాంకు నందు ఉద్యోగులు నిరసన చేపట్టారు. అన్ని ప్రైవేట్ బ్యాంకులను జాతీయీకరణ చేయాలని, మరియు త్వరితగతిన క్లరికల్, సబ్ స్టాఫ్ నియామకాలను చేపట్టాలనే డిమాండ్లతో చేతబట్టి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ యూనియన్ సభ్యులు ప్రవీణ్ కుమార్,సుధాకర్,పవన్, సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పట్టాలు ఇప్పించేందుకు కృషి చేస్తా

లక్కిరెడ్డిపల్లి; అక్టోబర్ 14, ప్రభాతవార్త



మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సహకారంతో బాలాజీ నగర్ కాలనీ వాసులకు ఇంటి పట్టా ఇప్పించేందుకు కృషి చేస్తానని లక్కిరెడ్డిపల్లి మండల తెలుగుదేశం మండల ఇన్చార్జ్ యనమల మదన్మోహన్ పేర్కొన్నారు మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా మర్రిచెట్టు దగ్గర నివాసం ఉంటున్న బాలాజీ నగర్వాసులు గుడిసెలు వేసుకొని జీవనాధారం చేస్తున్నారని, వర్షాకాలం యందు మురుగునీరు గుడిసెలలోకి ప్రవహిస్తుందని, బుడద వల్ల దోమల వ్యాప్తి పెరిగి విష జ్వరాలు ప్రబలుతున్నాయని న్యాయం చేయాలని మండల ఇంచార్జ్ యనమల మదన్ మోహన్ దృష్టికి తీసుకువెళ్లగా సమస్యలు సానుకూలంగా విని మంత్రి దృష్టికి తీసుకువెళ్లి వారిసహకారంతో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ కాలనీవాసులతోపాటు మల్లీ, కావలి ఆంజనేయులు,పెద్ద రెడ్డెయ్య, కిట్టు, రమ్య రాయల్, కొలిమి పకీరయ్య, రెడ్డి శేఖర్, సయ్యద్ మసూద్, డీలర్ అన్వర్, బాబు, ఓబులేసు, రమణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పశువుల వ్యాపారంలో ఊపందుకున్న యార్డు

లక్కిరెడ్డిపల్లి అక్టోబర్ 14 ప్రభాతవార్త



లక్కిరెడ్డిపల్లిలోని మార్కెట్ యార్డు గత మంగళవారం ప్రారంభించారు రెండో మంగళవారం మార్కెట్ యార్డుకు పశువులు గొర్రెలతో సొంత ఊపందుకుంది అధిక సంఖ్యలో వ్యాపారస్తులు పశువులు మార్కెట్కు తరలివచ్చారు. వచ్చిన రైతులు సూర్యాపరిస్తులకు మార్కెట్ యార్డ్ చైర్మన్ షఫినాయక్ అన్నదానం ఏర్పాటు చేశారు. రెండో వారం సొంత ప్రారంభించడంతో అధిక సంఖ్యలో పశువులు, గొర్రెలు, మేకలు, తరలివచ్చాయి. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ సిబ్బంది సభ్యులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారిపై దాడి

మదనపల్లెక్రైమ్, అక్టోబర్ 14 ప్రభాతవార్త.



భూ వివాదంలో చిరు వ్యాపారిపై దాడి చేసిన సంఘటన మంగళవారం మదనపల్లె మండలంలో జరిగింది. బాధితుని కథనం మేరకు మదనపల్లె పట్టణం సురభి కాలనీ చెందిన మోహన్ మురళి (52) హంద్రీనీవా కాలువ సమీపంలో 1997లో మరో రైతు నుంచి 19 సెంట్ల స్థలాన్ని కొనుగోలు చేశాడు. ఇటీవల అపోలం పక్కనే మదనపల్లికి చెందిన ఓ నాయకుడు కొంత భూమిని కొనుగోలు చేసి, మోహన్ మురళికి చెందిన భూమి కూడా తమకే చెందుతుందని ఘర్షణ పడ్డాడు. తన వద్ద రికార్డులు పక్కాగా ఉన్నాయని, బ్రిటిష్ కాలం నాటి హద్దులతోనే తను పొలాన్ని కొన్నానని మోహన్ మురళి ఎంత చెప్పిన వినిపించుకోలేదు. మంగళవారం మోహన్ మురళి తన పొలంలో పనులు చేసుకుంటుండగా అక్కడి చేరుకున్న వారు తన డ్రైవర్ తో కలిసి అతనిపై దాడి చేడి చేశారన్నారు. స్థానికులు బాధితున్ని మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. తాలూకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

పీలేరు, అక్టోబర్ 14 ప్రభాతవార్త:

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ స్వరూప అన్నారు. మంగళవారం స్థానిక చిత్తూరు రోడ్డు మార్గంలోని బీఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడ పిల్లలు చైల్డ్ హెల్ప్ లైన్ గురించి వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి అవగాహనతో జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ సమావేశంలో సూపర్వైజర్లు స్వర్ణ. అక్కయమ్మ. అంగన్వాడీ కార్యకర్తలు ధనలక్ష్మి, భూదేవి తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత ఆత్మహత్యా యత్నం

మదనపల్లెక్రైమ్, అక్టోబర్ 14 ప్రభాతవార్త.

భర్త వేధింపులు భరించలేక వివాహిత ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన సంఘటన మంగళవారం పట్టణంలో చోటుచేసుకుంది. బాధితురాలి కుటుంబ సభ్యుల కథనం మేరకు మదనపల్లె పట్టణం, మోతినగర్కు చెందిన షేక్ వసీమ్ రామసముద్రంకు చెందిన హీనా కౌసర్ (23)ను రెండేళ్లక్రితం వివాహం చేసుకున్నాడు. వీరికి ఏడాది వయసున్న కుమారుడు ఉన్నాడు. గత కొంతకాలంగా భార్యను అదనపు కట్నం కోసం వేధింపులకు గురిచేస్తున్నాడు. మంగళవారం భార్యాభర్తల మధ్య మరోసారి గొడవ జరిగింది. ఈ క్రమంలో మనస్థాపానికి గురైన హీనా కౌసర్ ఇంట్లో ఉన్న ఎలుకల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. సమాచారం అందుకున్న బాధితురాలి తమ్ముడు అష్రఫ్ బాధితురాలిని మదనపల్లె జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఔట్ పోస్ట్ పోలీసుల అడ్డుకొని బాధితురాలిని తిరుపతికి రెఫర్ చేయించారు. ఒక టో పట్టణ పోలీసులు విచారణ చేస్తున్నారు.

## భవన కార్మికుడు ఆత్మహత్యా యత్నం

మదనపల్లెక్రైమ్, అక్టోబర్ 14 ప్రభాతవార్త.



ఒంటరితనాన్ని భరించలేని భవన నిర్మాణ కార్మికుడు ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన సంఘటన మంగళవారం పట్టణంలో జరిగింది. బాధితుని కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. అమ్మ చెరువుమిట్ట కు చెందిన రహంతుల్లా కుమారుడు చాంద్ బాషా (36) భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేసుకుంటూ జీవనం చేస్తున్నాడు. ఇతని భార్య వదిలి వెళ్లిపోవడంతో ఒంటరితనాన్ని భరించలేక మద్యానికి అలవాటు పడ్డాడు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురై, మద్యం సేవించి, ఆ మత్తులో బ్లేడుతో గొంతు కోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. బాధితునికి మదనపల్లె ప్రభుత్వాసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.

## ఇకపై డ్రోన్ కెమెరాలతో నిఘా.

చిట్వేలి, అక్టోబర్ 14, ప్రభాతవార్త:



ఇకపై డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసి అసాంఘిక కార్యక్రమాలకు పూర్తిగా అడ్డుకట్ట వేస్తామని స్థానిక ఎస్సై నవీన్ బాబు అన్నారు. మంగళవారం అనుమానిత తుమ్మకొండ గ్రామానికి చుట్టుపక్కల డ్రోన్ కెమెరాలతో మా సిబ్బంది నిఘా ఏర్పాటు చేసి పర్యవేక్షించారన్నారు. పందెంరాయిల్లు,జూదరులు,ఆకతాయిల ఆటలు ఇక చెల్లవని హెచ్చరించారు. శాంతిభద్రతలను పటిష్టం చేయడంలో ప్రభుత్వం వినూత్నంగా డ్రోన్ కెమెరా నిఘా ఏర్పాటు చేసిందని,త్వరితగతిన ఆధారాలతో కూడిన ఫలితాలు సాధించేందుకు ఈ కార్యక్రమం కచ్చితంగా దోహదపడుతుందని, సిబ్బంది విధులను సులభతరం చేసిందని ఎస్ఐ నవీన్ బాబు అన్నారు.

## జీవో నెంబర్ 590ను రద్దు చెయ్యాలి

ఎడ్యుకేషన్ అక్టోబర్ 15 ప్రభాతవార్త :




పబ్లిక్, ప్రవేట్, పార్ట్నర్షిప్ పిపిపి పేరుతో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఆపాలని, పిపిపి విధానంతో బడుగు, బలహీన, వర్గాల పేద వర్గాల విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయొద్దని ఎన్డీఏ కూటమి రాష్ట్ర ప్రభుత్వాన్ని పిఆర్ఎస్ వైఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కన్నెలూరు శంకర్ డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కూటమి ఎన్డీఏ ప్రభుత్వం పిపిపి పేరుతో ప్రైవేటికరణ చేసి రాష్ట్రంలోని బడా కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే కుట్రలో భాగంగా వైద్య విద్యను నిర్వీర్యం చేస్తూ తెచ్చిన జీవో 590ను రద్దు చేసి, ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆలోచనను ఉపసంహరించుకోని, పూర్తిస్థాయిలో ప్రభుత్వ విధానంలో మెడికల్ కళాశాలల నిర్మాణాలను పూర్తి చేసి, కొనసాగించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని యెడల ఆందోళనలను తీవ్రస్థాయిలోకి తీసుకెళ్తామన్నారు..ఈ కార్యక్రమంలో పిఆర్ఎస్ వైఎఫ్ జిల్లా కన్వీనర్ ఓరుగంటి నాగేంద్రబాబు, జిల్లా నాయకులు జగదీశ్, యశ్వంత్ పాల్గొన్నారు.

## నవంబర్ 3 నుండి మున్సిపల్ కార్మికులు సమ్మె

మైదుకూరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర సమితి. అక్టోబర్ 13 నుండి 30 తేదీ వరకు మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించవలెనని దశల వారి ఆందోళన, నిరసన కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే నవంబరు 3 నుండి సమ్మె చేయనున్నట్లు సమ్మె నోటీసును ఏఐటీయూసీ, సిపిఐ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్మికులు మున్సిపాలిటీ ఏ.ఈ. నిరంజన్ రెడ్డికి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా కార్యదర్శి పి. శ్రీరాములు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పి. భాస్కర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం తో సమ్మె విరమణ లో భాగంగా చేసుకున్న ఒప్పందం ప్రకారం వర్క్ ఆఫ్ నేచర్ ను బట్టి ఇంజనీరింగ్ ఆఫీస్ సిబ్బందికి, స్వీపర్స్కు పెంచిన జీతాలను వెంటనే అమలు చేయాలని,12వ పిఆర్సిని ప్రకటించి 30 శాతం మధ్యంతర భృతుని ఇవ్వాలని, మరణించిన, రిటైర్ అయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను అవుట్సోర్సింగ్ విధానంలో నియమించవలెనని, డైలీ వేజ్ కార్మికులను అర్హతను బట్టి వారిని పర్మనెంట్ ఉద్యోగులుగా నియమించాలని చేస్తున్న దశ లవారి పోరాటాలకు ప్రభుత్వం స్పందించకపోతే నవంబర్ 3 నుండి మున్సిపల్ కార్మికుల సమ్మెకు ఎఐటియుసి, సిపిఐ పూర్తి అండగా ఉంటామని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్మికులు పి. వెంకటసుబ్బయ్య, కె. హరి ప్రసాద్, ఆలీ, ఏ. ఆదినారాయణ, ఎస్. చంద్రాయుడు, పి. కళ్యాణ్, బి. రాజారావు, సి. శీను తదితరులు పాల్గొనడం జరిగింది.

## జీఎస్టీ తగ్గింపుతో ప్రతి కుటుంబానికి ఆదా

మైదుకూరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త:



జీఎస్టి తగ్గింపుతో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతుందని సహాయ డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ రామలింగేశ్వర రెడ్డి తెలియజేశారు. మంగళవారం మైదుకూరు కడప రోడ్డు ఎం.పి.డి.వో కార్యాలయం నందు జరిగిన జీఎస్టి అవగాహన సదస్సులో సహాయ డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ రామలింగేశ్వర రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపుతో ప్రతి కుటుంబానికి కనీసం రూ.6 నుండి 15వేల వరకు ఆదా కలుగుతుందని, ప్రతి దుకాణం ఎదుట తగ్గించిన జీఎస్టి ప్రచురించాలని,అలాగే గతంలో ఉన్న జీఎస్టీకి ఇపుడు కొత్తగా వచ్చిన జీఎస్టీ లో ఉన్న తేడాను అందరికీ వివరించాలని, ఇందుకు ప్రతి దుకాణదారులతో పాటు ప్రజలు కూడా జీఎస్టి తగ్గింపు వల్ల తాము పొందుతున్న ఆదాను తెలుసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీఎస్టీ స్పెషల్ ఆఫీసర్ చక్ర నాయక్, ఎంపీడీవో ఏవో నాగేంద్ర బాబు, మునిసిపల్ మేనేజర్ నాగార్జున రెడ్డి, స్వర్ణాంధ్ర విజన్ 2047 యాంగ్ ప్రొఫెషనల్ వినోద్ కుమార్, పలు శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొనడం జరిగినది.

## ఎన్టీఆర్ వైద్య సేవలు పున ప్రారంభించాలి

బద్వేలు, అక్టోబర్ 14 , ప్రభాతవార్త



రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ హాస్పిటల్లో ఆరోగ్య సేవలు పూర్తిగా నిలిచిపోయాయని, పెండింగ్లో ఉన్న 3000 కోట్ల బకాయిలు విడుదల చేసి ఎన్టీఆర్ వైద్య సేవలను పున ప్రారంభించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్ చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. మంగళవారం ప్రభుత్వ తీరును నిరసిస్తూ స్వర్గీయ ఎన్.టి.రామారావు విగ్రహానికి చంద్రబాబు ప్రభుత్వ తీరు నిరసిస్తూ వినతి పత్రం అందించారు. ఏడాది నుంచి ఆరోగ్యశ్రీ ఎన్టీఆర్ వైద్య సేవలకు బిల్లులు చెల్లించకపోవడంతో ఎన్టీఆర్ వైద్య సేవల హాస్పిటల్లో వారం నుండి వైద్య సేవలు నిలిపివేశారన్నారు. నెల వారి బిల్లులు సకాలంలో చెల్లించడం లేదని దీంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఏపీ స్పెషలిస్ట్ హాస్పిటల్స్ అసోసియేషన్ ప్రకటించిందన్నారు. చేసిన వైద్యానికి ప్రభుత్వం నుంచి డబ్బులు సకాలంలో విడుదల కాకపోవడంతో అనేక హాస్పిటల్స్ లో ఆరోగ్య శ్రీ వైద్య సేవల నుంచి తప్పుకున్నాయన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవలను పునరుద్ధరించాలని కోరారు.

## పాస్టర్లకు పలు సూచనలపై దిశా నిర్దేశం

బద్వేలు అర్బన్ అక్టోబర్ 14 ప్రభాతవార్త.



పట్టణంలోని గాడ్ మినిస్ట్రీస్ చర్చ్ బద్వేల్ నందు ఏఐపీఎఫ్ కడప జిల్లా కోఆర్డినేటర్ సామ్యూల్ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా పాస్టర్ ఫెడరేషన్ బద్వేల్ పాస్టర్లకు కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆల్ ఇండియా పాస్టర్ ఫెడరేషన్ జనరల్ సెక్రెటరీ డాక్టర్. జీవన్ కుమార్ మరియు ఏఐపీఎఫ్ అడ్వైజరీ బోర్డ్ మెంబర్ డాక్టర్ వైయస్ థామస్ రెడ్డిలు విచ్చేశారు, నియోజకవర్గంలోని అన్ని మండలాల మండలాల కమిటీ నాయకులుతో నిర్వహించిన సమావేశంలో పాస్టర్స్ ఫెడరేషన్ గౌరవ వేతన విషయంలో దాదాపు 8400 అందేటట్లు చేశారన్నారు. నియోజకవర్గంలోనూ ప్రతి మండలంలోనూ నూతన కార్యవర్గం ఏర్పాటు చేసి వారికి ఆర్డర్స్ మరియు ఐడెంటిటీ కార్డులు జారీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాయ మండలాల అధ్యక్షులు. విజయ్ కుమార్ మస్తాన్ వలి మాథ్యూస్, వందనం, జీవన్ కుమార్, రాజారత్నం, ప్రభుదాస్ మరియు ఫాదర్ మరియు జోసప్ కమిటీ సభ్యులందరు పాల్గొన్నారు.

## సర్పంచ్లు గ్రామాభివృద్ధికి కృషి చేయాలి

మదనపల్లె, అక్టోబర్ 14 ప్రభాతవార్త :


అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

సర్పంచ్లు గ్రామాభివృద్ధికి కృషి చేయాలని ఎంపిడిఓ తాజ్మస్రూన్ కృషి చేయాలని తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో గ్రామాభివృద్ధికి సంబంధించి సర్పంచ్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ముఖ్యంగా ప్రజలకు మౌళిక వసతుల కల్పనకు సర్పంచ్లు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా తాగునీరు, వీధిలైట్లు, పారిశుద్ధ్యం నిర్వహణపై సర్పంచ్లు కృషి చేయాలన్నారు. సర్పంచ్లే గ్రామాభివృద్ధిలో కీలకం అన్నారు. ప్రభుత్వం విడుదల చేసే నిధులు కూడా సక్రమంగా గ్రామాభివృద్ధికి కృషిచేయాలన్నారు. సెక్రటరీలతో సమన్వయం చేసుకొని ప్రజాసమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి మాట్లాడుతూ గ్రామాన్ని మండలంలోనే ఆదర్శంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ప్రజాసమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్, గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్లు, సెక్రటరీలు పాల్గొన్నారు.

## టక్కోలి పంచాయతీ విభజన కోసం గ్రామసభ

సిద్ధవటం అక్టోబర్ 14 ప్రభాతవార్త



రాష్ట్రం విడిపోయి రాష్ట్రాలు అభివృద్ధి చెందక వనరులు, నీటి జలాశయాలు విద్యుత్, వంటి సమస్యలతో రెండు తెలుగు రాష్ట్రాలు సమస్యలతో సతమతమవుతుంటే మండలంలోని, టక్కోలి పంచాయతీ విభజన కొరకై గ్రామ సర్పంచ్ పోలు బోయిన లక్ష్మీదేవి అధ్యక్షతన మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. గత ఏడాది టక్కోలి నివాసి బీసీ కాలనీ, ఎస్సీ కాలనీ కలసి ఒక గ్రామ పంచాయతీ ఖాజీపల్లె, దేగన వారి పల్లి, పాతటక్కోలి గ్రామాలు కలిసి రెండు పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని కమిషనర్కు ఫిర్యాదు చేయడంలో ప్రజా ఆమోదంకొరకై గ్రామసభ ఏర్పాటు చేయగా గ్రామాలు కలిసి ఉండాలని 63 మంది, విభజన జరగాలని ముగ్గురు అభిప్రాయ సేకరణలో తెలిపారు. మండల విస్తరణ అధికారి మెహతాబ్ యాస్మిన్ మాట్లాడుతూ బాలసుబ్రమణ్యం వ్యక్తి ఫిర్యాదు మేరకు అభిప్రాయ సేకరణ సేకరించామని ఉన్న అధికారులకు నివేదిక పంపిస్తామన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండల ఎస్సై మహమ్మద్ రఫీ పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు సర్పంచ్ లక్ష్మీదేవి, పంచాయతీ సెక్రెటరీ రామలింగారెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు సుబ్బమ్మ, టిడిపి పార్లమెంటు కార్యదర్శి నాగముని రెడ్డి, ఎంపీటీసీ ప్రతినిధి శంకర్ రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి, కూటమినేత నిమ్మకాయల జగన్మోహన్ రెడ్డి, సాంబశివా రెడ్డి, గ్రామ సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## సమావేశాన్ని విజయవంతం చేయండి

పీలేరు అక్టోబర్ 14 ప్రభాతవార్త;

పీలేరులో ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి బుధవారం నిర్వహించే మండల స్థాయి సమీక్షా సమావేశాన్ని విజయవంతం చేయాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పురం రామమూర్తి మంగళవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. పీలేరు డివిజన్, మండల స్థాయి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో కలసి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ ఇం అన్ని విభాగాల అనుబంధ సంఘాల నాయకులు పాల్గొనాలన్నారు.

# నాణ్యత ప్రమాణాలతో ప్రజలకు ఇంధన సేవలు

## ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డితో కలిసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి






**ప్రొద్దుటూరు, అక్టోబర్ 14 ప్రభాతవార్త**

నాణ్యత ప్రమాణాలకు ఎక్కడా రాజీ లేకుండా ప్రజలకు పారదర్శకంగా మెరుగైన సేవలు అందించే లక్ష్యంతో రెవెన్యూ శాఖ నిర్వహణలో పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేయడం హర్షణీయం అని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. మంగళవారం ప్రొద్దుటూరు పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయ సమీపంలో ప్రధాన రహదారిలో నూతనంగా ఏర్పాటు చేసిన రెవెన్యూ సంక్షేమ ఫిల్లింగ్ స్టేషన్ ను ఆయన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులు రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంధన సేవా రంగంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించే లక్ష్యంతో రెవెన్యూ సంక్షేమ ఫిల్లింగ్ స్టేషన్ ను భారత్ పెట్రోలియం సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాయలసీమలో ఇది మూడవ రెవెన్యూ పెట్రోల్ బంక్ అని, అలాగే జిల్లాలో కూడా మూడు పెట్రోల్ బంక్ లు నిర్వహణలో ఉన్నాయన్నారు. భవిషత్తులో ప్రొద్దుటూరు పట్టణంలో సీఎన్జీ ఫిల్లింగ్ స్టేషన్ కూడా ఇక్కడ స్థాపించడానికి చర్యలు చేపడుతున్నామన్నారు. ఆర్థికంగా అత్యంత వేగవంతంగా, జీఎస్టీ ఆదాయంలో ప్రొద్దుటూరు పట్టణంలో 20!! భాగస్వామ్యాన్ని కలిగివున్న ప్రొద్దుటూరు పట్టణంలో వినియోగదారులు అధికంగా ఉన్నారని రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నడిచే ఈ ఫిల్లింగ్ స్టేషన్ కు మంచి ఆదరణ లభిస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో పొగలేని సిఎన్జీ ఇంధనాన్ని ప్రాచుర్యంలోకి తీసుకు వచ్చేందుకు చర్యలు చేపడతామన్నారు. ఇప్పటికే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 20 శాతం ఇథనల్ ను కలిపి విక్రయిస్తున్నారని, రాష్ట్రంలో ఇథనాల్ తయారు చేసే కర్మాగారాల ఏర్పాటు వల్ల రైతులు పండించే వరి, నక్క జొన్న పంటలను అందించే రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. రైతులు పండించే ఉత్పత్తుల ద్వారా ఉత్పత్తయ్యే ఇథనాల్ ను కాలుష్య రహిత ఇందనంగా వినియోగదారులకు అందివ్వడం జరుగుతోందన్నారు. ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సంస్థల నిర్వహణలో సేవలందించే పెట్రోల్ బ్యాంకుల్లో స్వచ్ఛమైన, నాణ్యమైన, కొలత పరంగా కూడా కచ్చితమైన పరిమాణంలో సరఫరా చేయడం జరుగుతుందన్నారు. రెవెన్యూ పెట్రోల్ బంక్ సర్వీసు లాభదాయకంగా జరిగేలా ప్రొద్దుటూరు ప్రజలు సహకరించాలని కోరారు. అనంతరం ఫిల్లింగ్ స్టేషన్ ఆవరణలో "హరిత ప్రొద్దుటూరు" లో భాగంగా ఎమ్మెల్యే తో కలిసి కలెక్టర్ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రా రెడ్డి, భారత్ పెట్రోలియం లిమిటెడ్ టెర్రిటరీ మేనేజర్ (నెల్లూరు) వేణుగోపాల్, తహశీల్దార్ గంగయ్య, రెవెన్యూ అధికారులు, భారత్ పెట్రోలియం సంస్థ ప్రతినిధులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు


వివరాలు తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్


పేషెంట్ పరిస్థితి తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్

**రాజంపేట, అక్టోబర్ 14 ప్రభాతవార్త**

రైల్వేకోడూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కోరారు. మంగళవారం రైల్వేకోడూరులో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను సందర్శించి, ఆరోగ్య సదుపాయాలను, వైద్య సేవల స్థితిగతులను కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలోని ఈసీజీ రూమ్, క్యాజువాలిటీ వార్డు, ఆపరేషన్ థియేటర్ ఐసోలేషన్ ఆపరేషన్ థియేటర్, ఎల్. డి. ఆర్ యూనిట్, ప్రిపరేషన్ రూమ్, ప్రసూతి వార్డును పరిశీలించి, రోగులకు అందిస్తున్న వైద్యసేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ప్రధాన వైద్య అధికారి, ఇతర వైద్యులతో రోజు ఆసుపత్రికి వచ్చే ఔట్ పేషంట్, ఇన్‌పేషెంట్ సంఖ్య, వారికి అందిస్తున్న చికిత్స, వైద్య సిబ్బంది సమన్వయం తదితర అంశాలపై సమగ్రంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైల్వే కోడూరు ప్రజలకు కొత్తగా నిర్మించిన నూతన కమ్యూనిటి హెల్త్ సెంటర్ అందుబాటులోకి వచ్చిందని ఇన్ పేషెంట్ వార్డ్స్ ఇవన్నీ కూడా పాత భవనం నుండి కొత్త భవనంలోకి మార్చడం జరిగిందని తెలిపారు. ఈ ఆసుపత్రిలో డెలివరీలు ప్రస్తుతానికి బాగానే జరుగుతున్నాయని గైనకాలజిస్ట్ పోస్టు ఒకటి ఖాళీగా ఉందని ఆ పోస్టును భర్తీ చేయడానికి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. లేబర్ రూమ్ లో ఉన్న అన్ని సౌకర్యాలు అన్ని మెడిసిన్స్ అన్ని ఎక్విప్మెంట్స్ పరికరాలన్నీ సరిగా ఉన్నాయా లేదా ఇవన్నీ కూడా చెక్ చేయడం జరిగింది. ఈ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఆక్సిజన్ ప్లాంట్ అవసరం ఉందని స్థానిక శాసన సభ్యులు, డాక్టర్స్ తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. ఒక ఆక్సిజన్ జనరేటర్ ఏర్పాటు చేయడానికి నివేదికలు తయారు చేసి రాష్ట్ర ప్రభుత్వంకి పంపడం జరుగుతుందని తెలిపారు. దీని ద్వారా ఈ హాస్పిటల్ ఒక మంచి కేర్ ట్రీట్మెంట్ ఇవ్వడానికి సిద్ధమవుతుందన్నారు.. రెఫరల్ ఫెసిలిటి ఉన్నా సరే మన జిల్లా పేషెంట్స్ అందరికీ ఇక్కడే మంచి వైద్యం, అన్ని రకాల వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. అంతకు ముందు క్యాజువాలిటి, ప్రసతి వార్డు లోని రోగులను వారికి అందజేస్తున్న వైద్యం మరియు సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో శాసన సభ్యులు అరవ శ్రీధర్ మాట్లాడుతూ కోడూరు సిహెచ్‌సి ఆసుపత్రిని జిల్లా కలెక్టర్‌తో కలిసి పరిశీలించడం జరిగిందని, ఈ సిహెచ్సి సెంటర్లో ఒక ఆక్సిజన్ ప్లాంట్, సిపిపి బెడ్స్ తక్కువ ఉన్నాయని, ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది కొరత ఉందని ఈ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందని తెలిపారు. వారు వెంటనే స్పందించి వీటికి సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు నివేదికలు తయారుచేసి ప్రభుత్వం దృష్టికి పంపి వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారని అన్నారు. అదే విధంగా ఏ ఒక్క పేషెంట్ కూడా ఇక్కడికి వచ్చి వైద్యం సరిగా అందలేదని చెప్పకుండా వారికి మెరుగైన వైద్యం అందించే విధంగా డాక్టర్స్, వైద్య సిబ్బంది పనిచేయాలని శాసనసభ్యులు కోరారు. ఈ కార్యక్రమం లో డి.సి.హెచ్.ఎస్. ఆంజనేయులు, డాక్టర్స్‌లు బ్రహ్మ కుమారి, ధను శ్రీ, పృథ్వి, ఇతర ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యం పాలసీని విమర్శించే హక్కు వైసీపీకి లేదు




**చిట్వేలి, అక్టోబర్ 14, ప్రభాతవార్త :**

కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న పారదర్శక మద్యం పాలసీని విమర్శించే హక్కు వైసిపికి లేదని మండల జనసేన నాయకులు మాదాసు నరసింహ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే అరవ శ్రీధర్ సూచనల మేరకు స్థానిక పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. కల్తీ మద్యం అమ్ముతున్నారని, ప్రైవేటు వ్యక్తులకు కేటాయింపులు నిర్వహించారని, ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులు ఏర్పాటు చేశారని కూటమి ప్రభుత్వ విధానాన్ని తప్పుబడుతూ వైసిపి నాయకులు విమర్శించడం దెయ్యాలు వేదాలు వర్ణించడమేనన్నారు. గతంలో దశలవారీగా మద్యపాన నిషేధం అంటూ మేనిఫెస్టోలో పేర్కొన్న వైసిపి, ఆదాయమే మార్గంగా ప్రభుత్వమే సొంత బ్రాండ్లతో దుకాణాలు నిర్వహించి, ఆదాయాన్ని తమ సొంత ఖాతాలకు మళ్లించి, కేసులతో అరెస్టయిన ఘనత వైసిపి నాయకులుదని దుయ్యబట్టారు. సంక్షేమం పేరుతో ప్రజలను దోచుకుని, దాచుకున్నారని ఎలాంటి అభివృద్ధి జరగలేదని అన్నారు. రాష్ట్రం కోసం ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తూ రాష్ట్ర పురోగతికి దోహద పడుతున్న సీఎం, డిప్యూటీ సీఎం లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ రియాజ్, పురం సురేష్ మద్దూరి మన్మథ, కొనిశెట్టి చక్రి, కావేరి అవినాష్, పెద్దంగారి సాయి, మాదాసు శివ, నారకట్ల గంగయ్య, పవన్ రాజు, సింగనమాల శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఆర్ మీద అవగాహన కలిగి ఉండుట ఆవశ్యకం

**వేంపల్లి: అక్టోబర్ 14 (ప్రభాతవార్త):**




కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారంగా, సిపిఆర్ వారోత్సవ సందర్భంగా, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తాళ్లపల్లి పిహెచ్సి వైద్య సిబ్బంది సహకారంతో, ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో, సిపిఆర్ మీద అవగాహన సదస్సు ఏర్పాటు చేయడమైనదని కళాశాల ప్రిన్సిపల్ ఎస్ .నాగేంద్ర తెలియజేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన దేవి సిహెచ్ఓ మాట్లాడుతూ, మారుతున్న ఆహారపు అలవాట్లు, ప్రకృతిలో కలిగే మార్పులు, సరైన వ్యాయామము లేకపోవటం వలన ఎక్కువమంది గుండెపోటుకు గురవుతున్నారని తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గుండె పోటు వచ్చినప్పుడు వెంటనే సిపిఆర్ చేయడం ద్వారా ప్రాణాలను రక్షించవచ్చని తెలియజేశారు. అదేవిధంగా సిపిఆర్ విధానాన్ని విపులంగా వివరించి, విద్యార్థుల చేత చేయించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఎం .ఓబుల్ రెడ్డి డాక్టర్ సి. మల్లేశ్వరమ్మ అధ్యాపకులు శ్రీకాంత్‌రెడ్డి, అంగన్వాడి ఆయా వెంకటరమణమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

# మందుల విక్రయాల్లో నిబంధనలు పాటించాలి

**దువ్వూరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త:**

పురుగు మందుల దుకాణారులు మందులు విక్రయించే సమయంలో నిబంధనలు కచ్చితంగా పాటించాలని మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం దువ్వూరులోని పలు మందుల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులకు విక్రయిస్తున్న మందులు నాణ్యాతా పరంగా ఉన్నాయా లేదా నిబంధనల మేరకు కాలం చెల్లిన మందులు ఏమైనా ఉన్నాయా అనే విషయాలను ఆయన పరిశీలించారు. అనంతరం పలు కంపెనీలకు చెందిన మందుల షాంపిళ్లను సేకరించారు. వాటిని ప్రయోగశాలకు పంపి నాణ్యాతాపరంగా పరిశీలించి నివేదిక వచ్చిన తర్వాత చర్యలు తీసుకుంటాం అన్నారు. నివేదికలో ఏవైనా లోపాలు ఉంటే బయట పడతాయన్నారు. రైతులు మందులు కొనే సమయంలో తప్పనిసరిగా రసీదులు తీసుకోవాలన్నారు. పలు శాంపిల్స్ ను సేకరించి ల్యాబ్ పంపుతున్నట్టు తెలిపారు.



# సేవలకు ... గుర్తింపు

**బద్వేల్ అర్బన్ అక్టోబర్ 14 ప్రభాతవార్త :**

తల్లం సుధాకర్ సేవలకు గుర్తింపు లభించింది, 2016 నుంచి వారు చేస్తున్న సేవలను గుర్తించి పలు ప్రాంతాల్లో సేవాకార్యక్రమాలలో పాల్గొన్నారు. అందుకని వాసవి జాగ్రూతి ఫౌండర్ చైర్మన్ తిరువీధి వేణుగోపాల్ చార్టర్ అయి ఆఫీసర్‌గా నియమించారు. జిల్లాలో పలు ప్రాంతాల్లో వాసవి జాగ్రూతి క్లబ్ లను ఏర్పాటు చేసి చాలా మందికి మేంబర్స్‌గా నియమించాలని కోరారు. తల్లం సుధాకర్ ఎన్నో అవార్డులను సొంతం చేసుకున్నారు. అలాంటి వ్యక్తికి వాసవి జాగ్రూతి ఇంటర్నేషనల్ క్లబ్‌లో ఐ.ఈ.సి ఆఫీసర్‌గా నియమించారు. తన స్థానాన్ని జాయింట్ సెక్రటరీగా సర్టిఫికెట్ అందజేశారు. 2016లో క్లబ్ ప్రెసిడేంట్‌గా 2017లో రిజన్ చైర్మన్‌గా 2018, 2019 ఇంటర్నేషనల్ ఫోగ్రాం కో ఆర్డినేటర్‌గా 2020లో జోన్ చైర్మన్‌గా 2021లో జిల్లా క్యాబినెట్ ట్రేజరర్‌గా 2022లో జిల్లా క్యాబినెట్ సెక్రటరిగా 2023 డిస్టిక్ గవర్నర్‌గా 2024 లో ఐఈసి మల్టిపుల్ ఆపిసర్‌గా హోదాలలో వారు సేవలు చేయడంతో ఇంటర్నేషనల్ వాసవి జాగ్రూతి క్లబ్ లోనికి చార్టర్ ఐఈసి ఆఫిసర్‌గా తిరువీధి వేణుగోపాల్ తల్లం సుధాకర్ను స్వాగతించారు. అలాగే వాసవి క్లబ్ అధ్యక్షులుగా ప్రారంభమైన తలం సుధాకర్ సేవలు ఇంటర్నేషనల్ స్థాయిలో పదవులు అలంకరిస్తూ ప్రజల ఆధరాభిమానాలతో గుర్తింపు రావడం ఇంటర్నేషనల్ వాసవి జాగృతి జాన్ సెక్రటరీగా వారిని నియమించడం పట్ల వారి సేవలను పలువురు అభినందించారు. భవిష్యత్తులో ఇటువంటి పదవులు తల్లం సుధాకర్ మరెన్నో అలంకరించాలని నిరుపేద వైశ్యలకు వారి సహాయ సహకారాలు అందజేయాలని పలువురు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.



# జిల్లా స్థాయి పోటీలకు విద్యార్థినులు



**గాలివీడు, అక్టోబర్ 14(ప్రభాతవార్త):**

ఎస్టీఎఫ్ఐ పోటీల్లో వాలీబాల్ క్రీడలో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు గౌతమ్ పాఠశాల విద్యార్థినులు లాస్యప్రియ, కావ్యశ్రీ, ఆల్ఫీజా ఎంపికైనట్లు పాఠశాల యాజమాన్యం సైజుథామస్, షింటోఇమ్మనుయల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నమండెంలో జరిగిన నియోజకవర్గ స్థాయి వాలీబాల్ క్రీడా పోటీల్లో అండర్-19 విభాగంలో అత్యంత ప్రతిభ కనపరిచి తమ విద్యార్థినులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికవ్వడం గర్వకారణంగా ఉందన్నారు. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవ్వాలని ఆకాంక్షిస్తూ, వ్యాయామ ఉపాధ్యాయులు పవన్‌కుమార్‌నాయక్, విద్యార్థినులను అభినందించారు.

# ఆరోగ్యకర వంటలు, స్థానిక ఉత్పత్తులపై అవగాహన



**చిట్వేలి, అక్టోబర్ 14, ప్రభాతవార్త:**

8వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవంలో భాగంగా ఒకల్ ఫర్ లోకల్ మరియు అంతర్జాతీయ బాలిక దినోత్సవ సెషన్ లో భాగంగా చిట్వేలి ఐసిడిఎస్ పరిధిలో మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సంప్రదాయ ఆరోగ్యకర వంటలు, స్థానిక ఉత్పత్తులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని పర్యవేక్షించిన సూపర్వైజర్ సురేఖ రాణి మాట్లాడుతూ పాలు, గుడ్లు, తృణధాన్యాలు, తాజా కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, చేపలు, మాంసం ప్రతిరోజు ఆహారంలో ఉండాలన్నారు. రాగులు సజ్జలు, కొర్రలను ఉపయోగించి చేసిన పదార్థాలను విరివిగా వాడాలన్నారు. బయట తిండికి దూరంగా ఉంటూ, తక్కువ నూనెలను ఉపయోగించి ఎప్పటికప్పుడు తయారు చేసుకున్న ఇంటిలోని వేడి ఆహార పదార్థాలను తినడం పెద్దలు, పిల్లలు అలవర్చుకోవాలని సూచించారు. స్థానిక ఉత్పత్తిదారులకు ప్రోత్సహిస్తూ చేయూతనివ్వాలని తెలిపారు. పండ్లు, కూరగాయలు, స్థానిక ఉత్పత్తులను ప్రదర్శనకు ఉంచారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హెల్త్ సూపర్వైజర్ ఇస్మాయిల్ భాషా పాల్గొని పోషకాహారంలో సాంప్రదాయ వంటల ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, కిషోర బాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లేవట్లకు ఉడా అనుమతులు తప్పనిసరి

## చైర్మెన్ బిఆర్.సురేష్‌బాబు


మాట్లాడుతున్న చైర్మెన్ సురేష్‌బాబు

**మదనపల్లె, అక్టోబర్ 14 ప్రభాతవార్త :**

పికేఎం ఉడా పరిధిలో వేసే లేవుట్లకు అనుమతులు తప్పనిసరిగా ఉండాలని చైర్మెన్ బిఆర్.సురేష్‌బాబు తెలిపారు. మంగళవారం ఉడా కార్యాలయంలో చైర్మెన్ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉడా అనుమతులు లేకుండా ఎక్కడైనా లేవుట్లు ఉంటే వాటిపైన తగు చర్యలు తీసుకోవాలన్నారు. అనుమతులు లేకుండా లేవుట్లలో క్రయ విక్రయాలు జరిపినా వారిపై చర్యలు తప్పవన్నారు. అదే విధంగా బహుళ అంతస్థులు నిర్మించేవారు కూడా ఉడా అనుమతులు పొందాలన్నారు. కుప్పం, పలమనేరు, మదనపల్లె మున్సిపాలిటి పరిధిల్లోని ప్రతి లేవుట్లకు ఉడా అనుమతులు ఉండాలన్నారు. అదే విధంగా తంబళ్ళపల్లె, పుంగనూరు నియోజకవర్గాల్లో ఉన్న లేవుట్లు కూడా ఉడా అనుమతులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్లాట్లు విక్రయించాలన్నారు. అర్బన్ డెవలప్‌మెంటు అథారిటి లేనివాటికి నోటీసులు జారీ చేయాలన్నారు. అనంతరం ముదివేడు ఎంఐజి లేవుట్‌కు సంబంధించి అక్కడ భూములు కోల్పోతున్న రైతులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎంఐజి లేవుట్ వేయడం జరుగుతుందని దీనికి భూమి ఇచ్చే రైతులు కూడా సహకరించాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులకు పరిహారం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉడా అభివృద్దే ప్రధాన లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉడా ప్లానింగ్ అధికారి మధుసూదన్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# వైభవంగా హనుమంతునికి విశేష పూజలు



**బద్వేల్ అర్బన్, అక్టోబర్ 14, ప్రభాతవార్త**

బద్వేల్ పట్టణంలోని సిద్ధవటం రోడ్డు లో వెలిసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి, అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం అభయ ఆంజనేయ స్వామికి ఆలయ పూజారి వీరేశచార్యులు ఆధ్వర్యంలో ఆంజనేయస్వామికి పంచామృత అభిషేకం, ఆకుపూజ, సింధూర అర్చన పలు రకాల విశేష పూజలు నిర్వహించడం జరిగింది. ప్రత్యేక అభిషేక దాతలుగా పెంచలయ్య సతీమణి లక్ష్మీ దేవి, శ్రీనివాసులు సతీమణి విజయ లక్ష్మీ, తులసి వెంకట శివ నారాయణ సతీమణి ఇందుమతి, ముచ్చర్ల సుధాకర రావు సతీమణి సుజాతమ్మ కుటుంబ సభ్యులకు స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేయడం జరిగింది, అనంతరం స్వామివారికి ఆకు పూజ పంచామృత అభిషేకం సింధూరం అర్చన నిర్వహించడం వలన కలిగే శుభ ఫలితాలను పలువురు భక్తులకు ఆలయ పూజారి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు వల్లం కొండు వెంకటరమణ, మేనేజర్ మాదాపూరు రమణతోపాటు భక్తులు పాల్గొన్నారు.

# విద్యుత్తు షాక్‌తో రైతు మృతి..

**రాజంపేట, అక్టోబర్14 ప్రభాతవార్త**

పుల్లంపేట మండలం అనంతసముద్రం పంచాయితీలోని పాపక్కగారి పల్లి గ్రామంలో విద్యుత్ షాక్‌కు గురై రైతు చిన్ని రెడ్డి చంద్రమోహన్ రెడ్డి(48) మృతి చెందాడు. వ్యవసాయ పనులు ముగించుకుని సాయంత్రం ఇంటికి వస్తుండగా మోటారు పనిచేస్తుందో లేదోనని చెక్ చేస్తుండగా విద్యుత్తు షాక్ తగిలింది.. విషయం తెలుసుకున్న ప్రజలు చంద్రమోహన్ రెడ్డిని రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు ప్రభుత్వ వైద్యులు నిర్ధారించారు. ఈయన సతీమణి జీవనోపాధికై ఇటీవల కువైట్ కు వెళ్ళింది. ఆయనకు ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. పుల్లంపేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# అన్నమాచార్య విద్యార్థులకు అంతర్జాతీ సదస్సులో ఉత్తమ పరిశోధన పత్రం అవార్డు


అవార్డు సాధించిన విద్యార్థులతో వైస్ ఛాన్సలర్ సాయిబాబా రెడ్డి

**రాజంపేట, అక్టోబర్ 14 ప్రభాతవార్త**

అన్నమాచార్య విశ్వవిద్యాలయ ఈసిఈ విద్యార్థులు అంతర్జాతీయ సదస్సులో సమర్పించిన పరిశోధన పత్రానికి బెస్ట్ అవార్డు లభించింది. పంజాబ్ రాష్ట్రంలోని మోహాలిలో ఉన్న చండీగఢ్ ఇంజినీరింగ్ కాలేజ్ - సిజిసి లాండ్రన్ లోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 6వ అంతర్జాతీయ సదస్సు ఆన్ ఇన్నోవేషన్ ఇన్ కమ్యూనికేషన్, కంప్యూటింగ్ అండ్ సైన్సెస్ నిర్వహించారు. ఈ సదస్సులో అన్నమాచార్య విశ్వవిద్యాలయం, రాజంపేట ఈసిఈ విభాగానికి చెందిన విద్యార్థులు తలారి గురువర్ధన్, గణేష్ కొట్టే, అనిత పొలుబోయిన, భవిత కలకడ "ఎఫిషెంట్ అండ్ లైట్‌వెయిట్ ఫ్రేమ్ వర్క్ ఫర్ కాన్ఫిడెన్షియల్ మెడికల్ ఇమేజ్ దయాగ్నోసిస్ యూజింగ్ ఎడ్జ్ ఏఐ" అనే పరిశోధన పత్రాన్ని సమర్పించారు. ఈ పత్రానికి ఉత్తమ పత్రం అవార్డు (బెస్ట్ పేపర్ అవార్డు) లభించడం విశ్వవిద్యాలయానికి గర్వకారణంగా నిలిచింది. ఈ పరిశోధనకు డా. జి. తిరుమలయ్య మార్గదర్శకత్వం వహించారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని అన్నమాచార్య విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డా. ఈ. సాయిబాబా రెడ్డి, ప్రిన్సిపాల్ డా. ఎస్.ఎం.వి. నారాయణలు విభాగాధిపతి డా. జె. చిన్నబాబు విద్యార్థులను అభినందించారు.

# నేటికీ దారికి నోచుకోని అడపాల మాలపల్లె



**రామాపురం అక్టోబర్ 14. ప్రభాతవార్త**

మండలంలోని అడపాల మాలపల్లికు దారి లేక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ నియోజవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు అన్నారు మండలంలోని గోపగుడిపల్లి పంచాయతీ కడపల మాలపల్లి లో మంగళవారం ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం లభించి 78 సంవత్సరాలు గడుస్తున్న నేటికీ దళితవాడలు కనీస సౌకర్యాలు నోచుకోక దళితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు అడపాలమాలపల్లిలో 30 కుటుంబాల వరకు జీవిస్తున్నారని వీరికి మండల కేంద్రానికి , వేరే గ్రామాలకు వెళ్లడానికి దారులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నార ని గ్రామంలో వీధిలైట్లు సౌకర్యం లేక ఏ వైపు నుండి విషపురుగులు వస్తాయని ఎటు వెళ్లడానికి దారి లేక జీవనం సాగిస్తున్నారు ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఈ గ్రామానికి కనీసం సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు ప్రమీల గ్రామంలోని యువకులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యతతోనే దేశ భవిష్యత్ అభివృద్ధి




**సుండుపల్లె, అక్టోబర్ 14, ప్రభాతవార్త :**

ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం. మంగళవారం జడ్పీ హైస్కూల్ టి సుండుపల్లి నందు ప్రధానోపాధ్యాయురాలు జక్రియ బేగం ఆధ్వర్యంలో ఎంఈఓ ఆర్థిక అక్షరాస్యతపై పిల్లలకు అవగాహన కల్పించడం జరిగింది. ఆమె మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యతతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. దేశ భవిష్యత్ ప్రణాళికలు రూపకల్పనలో ఆర్థిక అక్షరాస్యత ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. పిల్లలు పాఠశాల స్థాయి నుండి నానాటికి పెరుగుతున్న సైబర్ నేరాలపై ఆర్థిక మోసాలపై చక్కటి అవగాహన కలిగి ఉండాలని వారు పేర్కొన్నారు. వివిధ యాప్ల ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు జన సురక్ష పీఎం విశ్వకర్మ యువజన ముద్ర లాంటి పథకాలు సద్వినియోగం చేసుకునేటప్పుడు చక్కటి అవగాహన కలిగి ఉండాలని ఎవరికి ఓటిపిలు చెప్పకూడదని వాట్సాప్ ఫిగర్లను ఓపెన్ చేయరాదని అపరిచిత వ్యక్తులతో వాట్సాప్ చాటింగ్‌లు చేయరాదని పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో మొక్కల పెంపకం కీలకం




**మైదుకూరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త:**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మైదుకూరు ఎన్ఎస్ఎస్ విభాగ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రత్యేక శిబిరం రెండవ రోజు ఇందిరమ్మ కాలనీలో పలు ప్రదేశాల్లో మొక్కల నాటకం చేశారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. నారాయణ రెడ్డి ప్రారంభి ఆయన మాట్లాడుతూ "పర్యావరణ పరిరక్షణలో మొక్కల పెంపకం కీలక పాత్ర పోషిస్తుంది. ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటడం ద్వారా సమాజానికి ఆక్సిజన్ అందించగలరు" అని చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది గురువు రెడ్డి రమణారెడ్డి, వెంకటసుబ్బయ్య, ఇందిరమ్మ కాలనీ వెల్ఫేర్ ఆఫీసర్ డీ.ఆర్. వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో వాలంటీర్లు మొక్కలు నాటారు. ఆర్థిక శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో గుంతలు తవ్వి, తరువాత అధ్యాపకులు మరియు మహిళా వాలంటీర్లు మొక్కలు నాటి నీరు పోశారు. అదేరోజు వాణిజ్యశాస్త్ర అధ్యాపకులు చెన్నరాయుడు ఆధ్వర్యంలో మహిళా వాలంటీర్లు "సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్" అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని మహిళలకు, ప్రజలకు జీఎస్టీ2 ప్రయోజనాలు వివరించారు. మధ్యాహ్నం 12:30 గంటలకు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, అంతాక్షరి, పాటల పోటీలు, పొడుపు కథలు, సామెతలు, కవితల ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించారు. వీరాస్వామి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, "మొక్కలు వేలు వేలుగా నాటాలి"అనే పాటలతోపాటు మొక్కల ప్రాముఖ్యతను అశోకుడి కాలం నుండి నేటి వరకు వివరించారు. అదనంగా మొబైల్ ఫోన్ అధిక వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను కూడా వివరించారు. కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ గురివి రెడ్డి, ఉపాధ్యాయులు రమణారెడ్డి, వెంకటసుబ్బయ్య, మహిళా ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. తరువాత వాలంటీర్లు చెట్లకు పాదులను తోవడం, నీరు పట్టడం వంటి పనులు చేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి.వి. కృష్ణారెడ్డి మాట్లాడుతూ, "ప్రత్యేక శిబిరంలోని ఏడు రోజులూ విద్యార్థులు ఇంతే ఉత్సాహం, సమయపాలనతో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేయాలి" అని సూచించారు.